ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone: 74212, 74343

కంచి ధర్మవరం చీరలకు బెంగుళూరు పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

లేడీ డాక్టరు కావలెను

లేడీ డాక్టరు యం.బి.బి.యస్. లేక యం.బి.బి.యస్. డి.జి.ఓ. లేక డి.సి.హెచ్. ప్రైవేటు హాస్పటల్‌లో పనిచేయుటకు కావలెను. జీతం రు. 500/- నుండి రు. 600/- వరకు అర్హతలనుబట్టి యివ్వబడును. డాక్టరు నాయుడు వెంకయ్య, నర్సరావుపేట వారిని పర్సనల్‌గా కలుసుకోవలసినది.

ఫోను నెం. 187

122873

సంపుటి 13 : : సంచిక 217 | విజయవాడ, ఫిబ్రవరి 15, 1973 గురువారం | 6 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

మాచెర్లలో రెండు చోట్ల పోలీసు కాల్పులు: ఇద్దరి మృతి

పోలీసు స్టేషన్, స్టేట్ బ్యాంకిపై ఆందోళనకారుల దాడి సందర్భంగా

మాచెర్లకు అదనపు దళాల తరలింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) విజయవాడ, ఫిబ్రవరి 14 —

గుంటూరుజిల్లా మాచెర్లలో నేడు రెండు ప్రాంతాలలో జరిగిన కాల్పులలో ఇద్దరు మరణించినట్టు, ముగ్గురు గాయపడినట్టు తెలుస్తున్నది.

స్టేట్ బ్యాంకిపై ప్రదర్శకులు దాడిచేయగా సెంట్రీ కాల్పులు జరిపినందువల్ల ఒకరు, సెంటర్‌లో సి. ఆర్. పి. కాల్పులు జరపగా మరొకరు మరణించారు.

పట్టణంలో మూడు ప్రాంతాలలో సి. ఆర్. పి. విచక్షణా రహితంగా లాఠీచార్జి చేశారు. పెక్కుమంది గాయపడ్డారు. ఈ సంఘటనల అనంతరం పరిస్థితి ప్రశాంతంగా వున్నట్టు తెలుస్తున్నది. గుంటూరునుంచి అదనపు పోలీసు దళాలను తరలించారు.

నిన్న అరెస్టు అయిన ముగ్గురు వ్యక్తులను విడుదల చేయవలెనని కోరుతూ వందలాది మంది ప్రదర్శకులు పోలీసు స్టేషన్ వద్ద పికెటింగ్ చేశారు.

సి. ఆర్. పి. వచ్చి పోలీసు స్టేషన్ దగ్గర పికెటింగ్ చేస్తున్నవారిపై లాఠీచార్జి చేయగా అందరు చెల్లాచెదురై పట్టా. అక్కడనుంచి కొందరు స్టేట్ బ్యాంకికి వెళ్ళినట్టు తెలుస్తున్నది.

బ్యాంకిపై దాడికి వచ్చినట్టు చెప్పబడుతున్న ప్రదర్శకులపై సెంట్రీ కాల్పులు జరిపారు.

స్టేట్ బ్యాంకి దగ్గర పరిస్థితి ఉద్రిక్తంగా వుండడంతో సి. ఆర్. పి. వచ్చి దాడి చేసినందువల్ల పెక్కుమంది గాయపడ్డారు.

ప్రదర్శకులు స్టేట్ బ్యాంకి దగ్గరనుంచి చెల్లాచెదరై పోగా మరికొందరు మాచెర్ల, సెంటర్‌కు చేరినట్టు, అక్కడ సి ఆర్. పి. కాల్పులు జరపగా దూరాన ఎక్కడో సంఘటనలు తిలకిస్తున్న ఒక వ్యక్తి అక్కడికక్కడే చనిపోయినట్టు తెలుస్తున్నది.

చనిపోయిన వ్యక్తి పుచ్చె ఎగిరిపోయింది.

పోలీసు స్టేషన్, స్టేట్ బ్యాంకి, సెంటర్‌లో పి.ఆర్.పి. విచక్షణారహితంగా లాఠీచార్జి చేసినందువల్ల పెక్కుమంది గాయపడ్డారు

నిన్న అరెస్టయిన వ్యక్తులను విడుదల చేయవలసిందిగా ఆందోళనకారులు వత్తిడి చేసిన ఫలితంగా ఈ సంఘటనలు జరిగాయి.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో క్లీనర్‌గా పనిచేస్తున్న ఉద్యోగిని డ్రైవర్‌గా పని చేయవలసిందని తహసీల్దార్ వత్తిడి చేయగా అందుకు అక్లీనర్ నిరాకరించాడని. ఆందోళనకారుల వత్తిడివల్ల అలా నిరాకరిస్తున్నాడని భావించిన పోలీసులు ప్రదర్శకులలో ముగ్గురిని అరెస్టుచేశారు. అలా నిన్న అరెస్టు అయిన ముగ్గురిని విడుదల చేయవలసిందని ఆందోళనకారులు పోలీసు స్టేషన్‌దగ్గర నేడు పికెటింగ్ జరిపారు.

నేడు పట్టణంలో పరిస్థితి ప్రశాంతంగా వుంది.

గుంటూరునుంచి వెళువడిన అధికార సమాచారం ప్రకారం నేటి మధ్యాహ్నం ఒంటిగంటకు సుమారు అయిదు వందలమంది ఆందోళనకారులు మాచెర్ల పోలీసు స్టేషన్‌పై దాడిచేశారు.

ప్రదర్శకులు రాళ్ళు పోగుబడ్డు ప్రయోగించగా పోలీసులు లాఠీచార్జి చేశారు. అందువలకూడా ఫలితం లేకపోవడంతో కాల్పులు జరిపారు.

ఆందోళనకారులు స్టేట్‌బ్యాంకిపై దాడికి వెళ్ళినట్టు, అక్కడ కూడా స్థానిక పోలీసు కాల్పులు జరిపినట్టు అధికార సమాచారంలో వుంది.

అయితే, మొత్తం కాల్పులలో ఒకరే మరణించారు. గాయపడినది ఇద్దరుమాత్రమే.

అదనపు దళాలు

పరిస్థితిని అదుపులోకి తీసుకొనిరావడానికి గుంటూరు నుంచి మాచెర్లకు అదనపు పోలీసు దళాలను పంపించారు.

పట్టణంలో పరిస్థితి అదుపులో వుంది.

విజయవాడ రైలు స్టేషన్‌వద్ద పికెటింగ్‌లో అరెస్టు అయిన వాయుసేన సభ్యులు

విజయవాడకు మోటారు వాహనాల రాకపోకల బంద్

సిటీ బస్సులు, టాక్సీలు, ఆటోరిక్షాలు తిరగని పరిస్థితి

పట్టణంలో ప్రజాజీవితం స్తంభించిపోయే సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఫిబ్రవరి 14 —

నేటి ఉదయం నుంచి సిటీ బస్సులు, ప్రైవేటు బస్సులు, లారీలు, ఆటోరిక్షాలు, టాక్సీలు పట్టణంలో తిరగడం మానివేశాయి.

కార్ల హారన్లతో మాటుమోగే విజయవాడ పట్టణం నేడు వడిదప్పుడూ లేకుండా వున్నది. రోడ్లన్నీ ఒక విధమైన వెలితిగా కనుపిస్తున్నాయి.

మూడూ రోజులో విజయవాడ పట్టణం ద్వారా సుమారు ఎనిమిది వేల మోటారు వాహనాలు వెళ్ళేవి. నేడు పట్టణంలోని చిన్నకాల్లు తప్ప ఏవీ తిరగడంలేదు.

మార్కెట్‌లో ఎగుమతులు, దిగుమతులు జరగని స్థితి

పాత బస్టాండ్‌లో ప్రతి రోజూ తెల్లవారు జాము నుంచి రాత్రి వరకు ప్రతి సందులోను లారీలలో ఎగుమతులు, దిగుమతులు జరుగుతూ మనుష్యులు కూడా తిరగడానికి వీలులేకుండా వుండేవి. నేడు ప్రతి సందు ఖాళీగా, నిశ్శబ్దంగా కనిపించాయి.

ట్రాన్సుపోర్టు స్థంభించిపోవడం వల్ల నేడు కూరగాయలు కూడా మార్కెట్‌కు రాలేదు. ప్రజలు నిల్వవున్న సరకులనే కొనుక్కొని వెడుతున్నారు.

ఉద్యమకారులు ఇంతవరకు ప్రదుత్వాన్ని స్థంభింపచేశారు. నేటి నుంచి ప్రజా జీవితం కూడా స్థంభించిపోయింది.

మోటారు వాహనాలు పట్టణంలో తిరగక పోవడంవల్ల గిడ్డంగులలోవున్న విత్తనాల సరకులను కూడా కొన్నట్లకు చేరవేయడానికి వీలులేకపోతున్నదని. ఇదే విధమైన స్థితి మరికొంతకాలం వాగితే ప్రజలకు నందున జీవితానికే దెబ్బతగలగలదని పలువురు వర్తకులు, వినియోగదారులు అన్నారు.

రిక్షాలకు గిరాకీ

సిటీబస్సులు, ఆటో రిక్షాలు తిరగకపోవడంవల్ల రిక్షాలకు గిరాకీ హెచ్చింది. లబ్బీపేటనుంచి పాతబస్టాండ్ వెళ్ళాలంటే రు.1-50 నుంచి రు.2-00 అడుగుతున్నారు. గవర్నరీపేటనుంచి సత్యనారాయణపురం వెళ్ళాలంటే కనీసం చార్జి ఒక రూపాయి. ఒక ఫర్లాంగు దూరం రిక్షాలో ప్రయాణం చేయాలంటే అర్ధ రూపాయి అడుగుతున్నారు.

ఆందోళనోద్యమం ప్రారంభమయిన తదుపరి పొరుగు జిల్లాలవారి రాకపోకలు తగ్గడంతో రిక్షాలు ఎక్కేవారు అంతగా కనుపించేవారుకాదు. నేడు అట్టివాటికి గిరాకీ పెరిగింది.

ఆర్. టి. సి. బస్సులు, రైళ్ళు తిరగకపోయినా ప్రైవేటు బస్సులు, టాక్సీలు తిరిగేవి. రేటు అధికమయినా తప్పనివారు అయినవారు ప్రయాణం చేసేవారు.

నేడు కంట్రోలు రూము పరిసర ప్రదేశాలలో ప్రయాణీకులు అధికంగా కనిపించారు. ఏ రకమైన మోటారు వాహనం దొరికినా తమ తమ గ్రామాలకు తరలి వెళ్ళాలనే ఆతురతతో వుండి ఏ వాహనం కనుపించకపోవడంతో నిరాశతో వెనక్కు తిరిగి వెళ్ళిపోయారు.

రాజమండ్రిలో వంద బస్సులు నిలిపివేత

వాహనాల యజమానుల చర్య

రాజమండ్రి, ఫిబ్రవరి 14 — సిటీ బస్సులతోసహా దాదాపు వంద ప్యాసింజరు బస్సులు నిన్నటి నుంచి ఇక్కడ నడపడం ఆగిపోయాయి.

లైసెన్సుఫీజులు అధికమవడంవల్ల ప్రదుత్వం ఒకవైపు, ఆర్టీసీలో రాగలపరిణామాలను ఎదుర్కొనవలసిందిగా ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులు మరొక ప్రక్క వత్తిడి చేస్తున్న కారణంగా ఈ బస్సులను యజమానులు నిలిపివేశారు.

కాకినాడలో కూడా ఇదే విధంగా లారీలు, ప్రయాణీకుల బస్సులను ఆపివేసినట్టు తెలుస్తున్నది.

రాజమండ్రిలో ఈనెల 18వ తేదీ వరకు 144వ సెక్షన్ విధిస్తూ తాలూకా మేజిస్ట్రేటు ఉత్తర్వులు జారీ చేశారు.

మణిబెన్ పటేల్ అరెస్ట్

గుజరాత్ అసెంబ్లీ ఎదుట ప్రదర్శనల సందర్భంగా

గాంధీనగర్, ఫిబ్రవరి 14 — పెరుగుతున్న ధరలు, ఆహార ధాన్యాల కొరతవల్ల నిరసనగా రాష్ట్ర అసెంబ్లీ ముందు ప్రదర్శనలు జరిపిన పాత కాంగ్రెస్ వలంటీర్లతో పాటు అరెస్టయిన మణిబెన్ పటేల్‌ను పోలీసు స్టేషన్‌కు బదులు వి. ఐ. పి. గెస్టు హౌస్‌కు తీసుకుని వెళ్ళాలని ముఖ్యమంత్రి శ్రీ ఘనశ్యామ్ ఓఝా పోలీసులకు సూచించారు.

సర్దార్ వల్లభాయ్‌పటేల్ కుమార్తెయిన మణిబెన్‌పటేల్ మిగిలిన వలంటీర్లతో కంటె ఒక గంట ముందుగానే అసెంబ్లీ దగ్గరకు వచ్చారు. ముఖ్యమంత్రి ఆమె వద్దకు వెళ్ళి ఎందులో నిలవవలదని అడిగారు. ఆమె ఒప్పుకొనలేదు. అలాగే నిలుచున్నారు వలంటీర్లు వచ్చిన తరువాత పోలీసులు ఆమెను అరెస్టుచేసి, కారులో గెస్టుహౌస్‌కు తీసుకుని వెళ్ళారు.

రాష్ట్ర విభజనకు శ్రీ మురార్జీ వైముఖ్యం

జునాఘడ్, ఫిబ్రవరి 14 — ఆంధ్రప్రదేశ్ విభజన తనకు సమ్మతంకాదని మాజీ ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు.

రాష్ట్రాల పునర్విభజన జాతీయ ప్రయోజనాలకు సిద్ధదాయకమని అయన నిన్న ఇక్కడ విలేకరులతో అన్నారు.

భాషా కమతాలు గిరిజన పరిమితి గురించి ప్రస్తావిస్తూ శ్రీ దేశాయ్, ఇది రైతుల చొరవను చంపివేసి, సస్యవిప్లవాన్ని అడంక పరచగలదని అన్నారు.

ప్రధానితో రెండవసారి బసిరెడ్డి ప్రభృతుల చర్చలు

తిరిగి సమావేశం జరగడం అనిశ్చితంగా వున్నట్టు ఢిల్లీలో ఆంధ్ర నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 —

ముగ్గురు ప్రత్యేకాంధ్ర కాంగ్రెసు నాయకులు శ్రీ బసిరెడ్డి శ్రీ మూర్తిరాజు, శ్రీ కృష్ణమూర్తి నాయుడు నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో రెండవ సమావేశం జరిపారు.

ఈ సమావేశం దాదాపు 25 నిమిషాలపాటు జరిగింది.

చర్చల తర్వాత శ్రీ బసిరెడ్డి మాట్లాడుతూ తాము తిరిగి ప్రధానిని కలుసుకొనడం అనిశ్చితంగా వున్నట్టు తెలియజేశారు.

చర్చలకు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని ఆహ్వానించవలసిందిగా ఆంధ్రనాయకులు తిరిగి కోరగా, ఆంధ్రప్రదేశ్ విభజనకు డి. ఎం. కె. మద్దతు సంపాదించడానికి శ్రీ కరుణానిధితో చర్చలు నిమిత్తం శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మద్రాసు వెళ్ళడానికి సమాయత్తపడుతున్నట్టు వచ్చిన వార్తలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆంధ్ర నాయకుల దృష్టికి తీసుకొని వచ్చినట్టు తెలుస్తున్నది.

ఆ వార్తలవల్ల ఆంధ్ర నాయకులు విస్మయం వెలిబుచ్చి, అటువంటిచర్య గైకొనవలదని శ్రీ సుబ్బారెడ్డికి సలహా చెప్పగలమని చెప్పినట్టు తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం తమ సూచనకు అనుగుణంగా వ్యవహరించినపక్షంలో చర్చలకు అనుకూల వాతావరణం ఏర్పడగలదని, శ్రీ బి. వి. సుబ్బారెడ్డి కూడా ఇక్కడకు రాగలరని ఆంధ్ర నాయకులు అభిప్రాయపడ్డారు.

శ్రీ కృష్ణమూర్తినాయుడు నేడే ఆంధ్ర పయనం

శ్రీ కృష్ణమూర్తినాయుడు రేపు ఆంధ్ర పయనమైపోతుండగా, శ్రీ బసిరెడ్డి శ్రీ మూర్తిరాజుగార్లు ఇక్కడే వుండి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రభృతులతో చర్చలు జరుపుతారు.

దేశంలో పరిస్థితులపై చర్చ

చర్చ సందర్భంలో ప్రధాని ఇందిర మొత్తంమీద దేశ పరిస్థితులను ప్రస్తావనకు తెచ్చినట్టు తెలుస్తున్నది.

ముఖ్యంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కోసం రెండవ కమిషన్ నియమించాలని జనసంఘం చేసిన సూచన దుర్భిక్ష పరిస్థితులవల్ల ఏర్పడ్డ ఆర్థిక సమస్యలు, దేశంలోని కొన్ని ప్రాంతాలలో తలఎత్తిన వర్గతత్వ ధోరణులు మొదలగు అంశాలు చర్చకు వచ్చినట్టు తెలుస్తున్నది.

ఇక్కడ శ్రీయుతులు బి. గంగాధరరెడ్డి, ఎడ్. శివప్రసాదరెడ్డి, జి. హరినారాయణ రెడ్డి, ఎడ్ రాధాకృష్ణమూర్తి, ఎమ్. వి. సుబ్బారామిరెడ్డి, జిల్లు. కృష్ణారావు, కాలు బాబూరెడ్డి ప్రభృతులు మొదలుగాగల నేతలలో పాల్గొంటున్నారు.

16 నుంచి తెలంగాణా ఉద్యోగుల సమ్మె ప్రారంభం

—శ్రీ కె. రామకృష్ణారెడ్డి ప్రకటన

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి 14 — తెలంగాణా ఉద్యోగుల కార్యదర్శి సమితి కన్వీనరు శ్రీ కె. రామకృష్ణారెడ్డి నేడొక ప్రకటనలో, గతంలో నిర్ణయించినట్టుగానే ఫిబ్రవరి 16 వ తేదీ నుంచి మహాసంతం వరకు ఉద్యోగుల సమ్మె జరుగుతుందని తెలియజేశారు.

తెలంగాణా వ్యాప్తంగా గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ఉద్యోగులు డ్రైవర్లు, వంటవాళ్ళు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ సేవకులు అధికారులు సమ్మెలో పాల్గొనాలని అయన విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా ఎన్. జి. ఓ.ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బి. స్వామినాథం కూడా ఇలాంటి ప్రకటనే చేశారు.

తెలంగాణా ఎన్. జి. ఓ. లకు శ్రీ హయగ్రీవాచారి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14 — లాంఛన పూర్వకంగానైనా సమ్మె చేయవలదని

(మిగతా 8 వ పేజీలో)

ఇద్దరు ఆఫీసర్ల బదిలీకై కాంగ్రెస్ నాయకుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 14 — స్థానిక డి. ఎస్. పి., సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏజయ

(మిగతా 8 వ పేజీలో)

సాదారణ పరిస్థితుల పునరుద్ధరణకు కృషి

ప్రజలకు బి. ఎస్. మూర్తి ప్రభృతుల విజ్ఞప్తి

రాష్ట్ర భవితవ్యంపై నిర్ణయ బాధ్యతను కేంద్ర నాయకత్వానికి వదలాలని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 — రాష్ట్ర భవితవ్యం గురించి కేంద్రం ఒక నిర్ణయం గైకొనడానికి వీలుగా సాధారణ పరిస్థితులను పునరుద్ధరించాలని షెడ్యూల్డ్ కులాలు, తెగలకు, వెనుకబడిన వర్గాలకు చెందిన పది మంది ఆంధ్ర, తెలంగాణా కాంగ్రెస్ నాయకులు ఆంధ్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రకటన చేసినవారిలో ఆంధ్ర, తెలంగాణాలకు చెందిన షెడ్యూల్డ్ కులాలు, తెగలవారు, క్రైస్తవులు, ముస్లిం నాయకులు వున్నారు

సాధారణ పరిస్థితులను తిరిగి నెలకొల్పితే ఇప్పుడు ఎక్కడా వినిపించని అల్పసంఖ్యాక వర్గాల కంఠాలతోసహా అందరి అభిప్రాయాలను విని సమస్యకు పరిష్కారం కనుగొనడానికి జాతీయ నాయకులకు అవకాశం కలుగుతుందని వీరు చెప్పారు.

"మనభావాలను వెల్లడించడానికి, తమకు ఉచితము. ప్రయోజనకరం అనుకున్నదానికి కోరడానికి ప్రజలకు హక్కువున్నది. అయితే తుది నిర్ణయం చేయవలసినదాధ్యత జాతీయ నాయకులదే" అని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎయిడెట్, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం చేయడం, హింసాత్మక చర్యలకు పాల్పడడం సమస్య పరిష్కారానికి సరైన మార్గం కాదని వీరు అన్నారు

ఈ ప్రకటన చేసినవారిలో ముఖ్యులైన మాజీ కేంద్రమంత్రులు శ్రీ బి. ఎస్. మూర్తి, శ్రీ ఎమ్. ఆర్. కృష్ణ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణాన్ని తిరిగి నెలకొల్పడ ప్రతమ కర్తవ్యమని అన్నారు. దానివల్ల వివిధ వర్గాల ప్రజలు రాష్ట్ర భవితవ్యం గురించి తమ తమ అభిప్రాయాలను వెల్లడించడానికి వీలుకలుగుతుందని వీరు చెప్పారు.

జనాభాలో 80 శాతానికి ప్రాతినిధ్యం వహించే వెనుకబడిన వర్గాల ప్రజా ప్రతినిధులతో సంప్రతింపకుండా ఆంధ్ర భవిష్యత్ స్వరూపం గురించి—రాష్ట్ర విభజన కాని, రాష్ట్ర సమైక్యం కాని—కేంద్రం నిర్ణయం చేయరాదని వీరు స్పష్టంచేశారు.

ఈప్రకటనపై సంతకాలు చేసినవారిలో శ్రీ కె. పుష్పయ్య (ఎమ్. పి.), శ్రీ నానాదాస్ (ఎమ్.ఎల్.ఎ.), శ్రీటి. అంజయ్య (మాజీ మంత్రి), శ్రీ ఎస్.ఎమ్. వలార్ (గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు), శ్రీ కొండా లక్ష్మీబాబూజీ (ఎమ్.ఎల్.ఎ.) డాక్టర్ దేవానందరావు, శ్రీ ఎ. తిరపాజీ ప్రభృతులు వున్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం చెయిర్మన్ శ్రీ కె. రాజమల్లు ప్రకటనలోని అభిప్రాయాలతో ఏకీభావం ప్రకటించారు. కాని సంతకం చేయలేదు.

ఆంధ్ర ఉద్యమానికి ప్రజల మద్దతు లేదని, ఆందోళనకు ప్రధాన కేంద్రాలైన గుంటూరు, కృష్ణాజిల్లాలలో బలహీనవర్గాలపై బాగా వత్తిడి వున్నదని కొందరు ప్రతినిధులు చెప్పారు. సాధారణ పరిస్థితులు ఏర్పడితేనే బలహీనవర్గాల వారు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించగలరని వీరు అన్నారు.

విద్యార్థులకు విజ్ఞప్తి

విద్యార్థులు పాఠశాలలకు, కాలేజీలకు హాజరుకావాలని, ఎన్. జి. ఓలు తిరిగి ఏమలలో చేరాలని ఆంధ్ర నాయకులు విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ప్రజల సమస్యలను చూడడానికి, దుర్భిక్ష ప్రాంతాలలో సహాయం చేయడానికి వీలు ఏర్పడుతుందని పేర్కొన్నారు.

సాధారణ వాణిజ్య కార్యకలాపాలు పునరుద్ధరించాలని వర్తక వర్గాలకు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర నాయకత్వం ప్రస్తుత ప్రతిష్టంభనను తొలగించి, కొంతమంది ప్రత్యేక రాష్ట్రవాదుల సలహా తర్కలకు రప్పించి నలిగినవారుకు ప్రకటనలో హార్దం వెలిబుచ్చారు.

సి.ఆర్.పి. ని పైనికదళాలను ఉపసంహరించుకొనడానికి ప్రభుత్వానికి వీలుకలిగేటట్టుగా ఆందోళనకారులు సాధారణ పరిస్థితుల పునరుద్ధరణకు కాయకర్తలు కృషి చేయాలనన్న ఆశాభావాన్ని వారు వెల్లడించారు.

అసాధారణమైన దుర్భిక్షంవల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, కొన్నిచోట్ల "ఆకలిదాడులు" కూడా సంభవిస్తున్నాయని వారు అన్నారు.

అందువల్ల చర్చలద్వారా సమస్య పరిష్కారానికి ప్రయత్నించాలని, ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల సౌభాగ్యానికి అవకాశం కల్పించగల సామరస్య పూర్వక పరిష్కారాన్ని సాధించాలని వీరు విజ్ఞప్తిచేశారు.

మిరాజ్ – బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

పూణె, ఫిబ్రవరి 14 — మిరాజ్-బెంగుళూరు కర్నాటక ఎక్స్‌ప్రెస్ ఇంజన్ నిన్న దేనూరు—భానపూర్ స్టేషన్ లమధ్య రైల్వే లైన్ బెల్గాం—ధార్వార్ సెక్షన్‌లో ఈదుర్ఘటన జరిగింది.

అయితే, ఎవరు గాయపడలేదని ఇక్కడి దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలియచేశారు.

ది ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా,
ఆంధ్రప్రదేశ్ బ్రాంచి : విజయవాడ-1.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతములలోని పి. యం. పి. సంఘ రాష్ట్ర పర్కింగ్ కమిటీ సభ్యులు, జిల్లా మరియు తాలూకా కార్యకర్తలు ప్రత్యేక ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రముల ఏర్పాటుకొరకు సమావేశములు, ఊరేగింపులు జరిపి ఉద్యమమును జయప్రదము గావింప గోరుచున్నాము

రవాణా తపాల సౌకర్యములు లేనందున రాష్ట్ర కార్యవర్గమును సమావేశపరచలేకపోతిమి. పై ఆదేశమును కార్యవర్గ నిర్ణయముగా భావింప గోరుచున్నాము.

డా॥ వి. చక్రధర్‌రావు, M. L. A. (ప్రెసిడెంటు (విజాంబాదు)

డా॥ ఆర్. సంపూరం, జనరల్ సెక్రటరీ. (విజయవాడ)

1973 ఫిబ్రవరి 15 గురువారం
శ్రీ వరీదాని నామ సంవత్సర మాఘ శుద్ధ త్రయోదశి
త్రయోదశి: రా॥ 7–22 పునర్వసు: ఉ॥ 9–20
వర్జ్యం: సా॥ 1–52 నుంచి 6–22 వరకు

* * * *

1973 ఫిబ్రవరి 16 శుక్రవారం
శ్రీ వరీదాని నామ సంవత్సర మాఘ శుద్ధ చతుర్దశి
చతుర్దశి: సా॥ 5–20 పుష్యమి: ఉ॥ 7–55
వర్జ్యం: రా॥ 8–06 నుంచి 9–37 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఢిల్లీ చర్చలు

"ఢిల్లీ సంప్రతింపులు మోసపూరితమైనవి" అని మొన్న నిడుబ్రోలులో పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ ఆచార్య రంగా అన్నారట. ఈ మాటలను శ్రీ తెన్నేటి విశ్వనాథం, లేదా సర్దార్ గౌతు లచ్చన్న అని వుంటే ఆశ్చర్యపడవలసిన అగత్యం కలిగేది కాదు. వాటిని ఈ మధ్యనే కాంగ్రెస్‌లో తిరిగి చేరి, కాంగ్రెస్ సభ్యులుగా వుంటున్న ఆచార్య రంగా అనడం మాత్రం ఆశ్చర్యకరంగానే వున్నది!

శ్రీ విశ్వనాథం, సర్దార్ లచ్చన్న ప్రతిపక్షాలకు చెందినవారు. పాలకపక్షం పరువు ప్రతిష్ఠలను దెబ్బతీయడానికి ఏ కొద్దిపాటి అవకాశం లభించిన, దాన్ని వారు సహజంగానే వినియోగించుకుంటారు. పైగా, ప్రతిపక్షాల ప్రథమ ధర్మం పాలక పక్షాన్ని ప్రతిఘటించడమే అని ప్రత్యేకించి చెప్పనక్కర లేదు.

ప్రతిపక్షాలకు చెందినవారైనందున ఢిల్లీ చర్చలు పాలకపక్షం వారిమధ్యనే కొనసాగడం శ్రీ విశ్వనాథం, సర్దార్ లచ్చన్న ప్రభృతులకు మనస్కరించకపోవచ్చు. వాటిలో ఏదో మోసం వున్నట్టు వారికి అనుమానం కలిగినా కలగవచ్చు. కాని, ఇదే విధమైన అనుమానం ఆచార్య రంగాకు ఎందుకు కలగాలి? తిరిగి కాంగ్రెస్‌లో చేరినా, ప్రతిపక్షం మనస్తత్వం తొలగకపోవడమే ఇందుకు కారణం కావచ్చునేమో!

ఏమైనా, ఆచార్య రంగా ప్రకటన అత్యంత శోచనీయమైనట్టిది. ఎంతకాలంపాటు ఒక ప్రజోద్యమం కొనసాగినా, అది ఎంత తీవ్రంగా కొనసాగినా, చివరికి ఒక పరిష్కారానికి చర్చలు జరిగి తీరాలి. యుద్ధాలైనా చివరికి ముగిసేది సంధి చర్చల ద్వారానే.

శ్రీ బసిరెడ్డి, శ్రీ మూర్తిరాజు, శ్రీ కృష్ణమూర్తి నాయుడు నిన్న (మంగళవారం నాడు) ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో జరిపిన చర్చలు సంతృప్తికరమైన ధోరణిలో కొనసాగినట్టు నేడు వచ్చిన వార్తలు సూచిస్తున్నాయి. వారు ముగ్గురు నేడు కూడా తిరిగి ప్రధానితో చర్చలు కొనసాగించారు. నిన్నటి చర్చలు సంతృప్తికరమైన ధోరణిలో జరిగి వుండకపోతే, వాటిని తిరిగి నేడు కొనసాగించడానికి నిర్ణయం జరిగి వుండేది కాదు.

ఈనాడు మాత్రమే కాదు, అవసరమైతే మరికొన్ని రోజులపాటు చర్చలు కొనసాగాలి. ఇంతేకాదు, వాటిలో శ్రీ వి. వి. సుబ్బారెడ్డి, ఇతర కాంగ్రెసు ప్రముఖులు కూడా పాల్గొనాలి. ఇందునిమిత్తం వారు ఢిల్లీకి వెళ్లాలికూడా.

తన పంచసూత్ర ప్రణాళికను ఆమోదిస్తేనే చర్చ లని ప్రధాని షరతు పెట్టలేదు. రాష్ట్ర విభజన ప్రసక్తి లేకపోతేనే చర్చలన్న షరతు సయితం ఆమె పెట్టలేదు. చర్చలు ఫలప్రదంగా కొనసాగాలంటే, సమస్యకు ఒక పరిష్కారం కనుగొనాలంటే, రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొనడం ముఖ్యావసరమని భావిస్తున్నా. చర్చల ప్రారంభానికి దీన్ని ఒక షరతుగా ఆమె పెట్టడమైనా లేదు. అయినప్పుడు, శ్రీ సుబ్బారెడ్డి ఏవో కొన్ని ముందు షరతులను పెట్టడం భావ్యం కాదు.

తనతోపాటు మంత్రి పదవికి రాజీనామా చేసిన ముగ్గురు మంత్రులు విభజన తప్ప మరొక పరిష్కార మార్గం లేదని ప్రస్తుతం ఢిల్లీకి వచ్చజెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. శ్రీ సుబ్బారెడ్డి ఢిల్లీకి వెళ్ళి ఈ వాదాన్ని బలపరచవచ్చు. ఈ ప్రాతిపదికపై గాని, అత్యధిక సంఖ్యాకులకు ఆమోదకరమైన మరొక ప్రాతిపదికపైగాని పరిష్కారాన్ని సాధించవచ్చు.

గాంధీజీ పేరెత్తడానికైనా నైతికాధికారాన్ని మనం ఎన్నడో కోల్పోయిన మాట నిజం. అయినా, పరిష్కార సాధనకై చర్చలకు గాంధీజీ ఎన్నడు సందేహించేవాడు కాదని మనం జ్ఞాపకం తెచ్చుకోవాలి.

అమెరికాకు ఇండియా ఎగుమతులకు దెబ్బ

డాలర్ రేటు తగ్గింపు ఫలితంగా

న్యూయార్క్, ఫిబ్రవరి 14— డాలర్ మారకం విలువ కోతవడడంవల్ల కలుగుతున్న ఫలితాలలో ఒకటి—ఇతర దేశాల ఎగుమతులతోపాటు అమెరికాకు ఇండియా చేసే ఎగుమతులుకూడా బాగా దెబ్బతినడమని ఇక్కడి ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

మొన్న రాత్రి అమెరికా ప్రభుత్వం డాలర్ విలువను కోతపెడుతూ తీసుకున్న నిర్ణయం మొత్తం మీద అంతర్జాతీయ ద్రవ్య పరిస్థితి స్థిరీకరణకు దోహదపడగలదన్న ఆశ్వాసంపై ఆధారపడి ఈ అంచనా చేశారు. ఏమైనప్పటి ప్రస్తుత ధోరణి బట్టి చూస్తే, ప్రపంచ ద్రవ్య పరిస్థితి యిప్పటికే అస్తవ్యస్తంగా, అస్థిరంగా వున్నదని, చివరికి ఈ సంక్షోభం ఎక్కడ ఎలా పరిష్కారం కాగలదో అనూహ్యంగా వుందని నిపుణులు భావిస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితులలో వర్తమానదేశాలు అమెరికాకు చేసే ఎగుమతులు ఏ మేరకు దెబ్బతినగలవన్నది ఎవరూ జోస్యం చెప్పలేక పోతున్నారు.

అమెరికాకు ఇండియానుంచి తగినంత మొత్తాలలో ఎగుమతులు సాగుతున్నాయి. 1972 లో ఈ ఎగుమతుల విలువ సుమారుడు. 300 కోట్లు వుంటుంది. ఎగుమతిఅయిన ప్రధాన సరకులు: జూట్ ఉత్పత్తులు, టీ, జీడిపప్పు, కొంత పక్కెర, వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, తోళ్లు.

స్థానిక కరెన్సీలలో ఇతరమైన అమెరికన్ యాత్రికులు ఎక్కువ డాలర్లు చెల్లించవలసి వున్నందున డాలర్ డీవాల్యుయేషన్ వల్ల దెబ్బతినే వాటిలో విదేశయాత్రలు ఒక రంగం

ఇండియాలో పహాపెక్కు వర్తమానదేశాలు విదేశీ మారకద్రవ్యం సంపాదనకు టూరిజాన్ని ఒక వనరుగా అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తున్నాయి.

పోతే కోతపడిన డాలర్ విలువకు రూపాయి మారకం రేటు సర్దుబాట్లకు సంబంధించినంతవరకు, రూపాయి ముడిపడి వున్నది బ్రిటిష్ పౌండ్-స్టెర్లింగ్‌తోనే గాని డాలర్‌తో కాదని నిపుణులు చెబుతున్నారు. అయితే, డాలర్ విలువ తగ్గిన దృష్ట్యా రూపాయి-డాలర్ మధ్య మారకం నిష్పత్తి రేటు, పడిపోయిన డాలర్ విలువకు మార్కెటులో ఏమేరకు పౌండ్ విలువ స్థిరపడుతుందో దానిపైన ఆధారపడివుంటుంది.

ప్రధానంగా జపాన్‌తోను, పశ్చిమయూరోపియన్ దేశాలతోను తనకు పెరిగిపోతున్న వాణిజ్యంలోటును తొలగించుకునేందుకు డాలర్ విలువను కోత పెట్టడానికి అమెరికా ప్రభుత్వం నిర్ణయించివుంటుందని నిపుణులు భావిస్తున్నారు.

భారతప్రభుత్వం మౌనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—డాలర్ డీవాల్యుయేషన్ ఫలితాలేవి వుండగలవన్న విషయమై కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నది.

డాలర్ విలువలో పడిన కోతవల్ల ఇండియాపై ప్రభావం ఎలా వుండగలదన్న విషయమై వ్యాఖ్యానించడానికి అధికార వర్గాలు నిరాకరించాయి.

అమెరికాకు చేరే ఇండియా ఎగుమతులకు అమెరికన్లు ఎక్కువ డబ్బు చెల్లించుకోవలసి వస్తుందని తెలుస్తున్నది. కాగా అమెరికా నుంచి ఇండియాకు వచ్చే దిగుమతులు చౌకగా వుండగలవని అనుకొంటున్నారు.

1971–72 లో అమెరికాకు ఇండియా నుంచి రు. 302 కోట్ల విలువగల సరకులు ఎగుమతి కాగా అమెరికా నుంచి రు. 417 కోట్ల విలువ గల సరకులు ఇండియాకు దిగుమతి అయ్యాయి.

అమెరికాకు ఇండియా నుంచి జరిగే ప్రధాన ఎగుమతులు: టీ, జూట్, పెట్రోలియం ఉత్పత్తులు. చేతివృత్తుల ద్వారా సాగే ఉత్పత్తులు. ఇవి ఇండియా రూపాయికి సంబంధం వున్న పౌండ్-స్టెర్లింగ్ విలువ స్థిరంగా వుంటే ఎక్కువ రేటు పలుకగలవు.

బంగారం, వెండి ధరలు మరింత పెరిగే సూచన

మద్రాసు, ఫిబ్రవరి 14 — కడచిన వారం రోజులలో పెరిగిపోయిన బంగారం, వెండి ధరలు, డాలర్ డీవాల్యుయేషన్ వల్ల మరింత పెరుగగల అవకాశం వున్నదని మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి అధ్యక్షులు శ్రీ జె. వి. సోమయాజులు నిన్న వ్యాఖ్యానించారు.

డాలర్ డీవాల్యు కావడం అంటే లోపాయికారిగా జర్మన్ "మార్క్", జపానీస్ "యెన్" కరెన్సీల మారకం విలువ పెరగడమే అయినప్పటికీ, ఇండియా, తదితర దేశాలపై దీని ప్రభావం ఎలా వుండేదీ, ఈ ప్రభుత్వాలు ఏమి చర్యలు తీసుకోగలవో తెలిసిన తరువాతనే తెలుస్తుందని ఆయన అన్నారు.

బ్రిటిష్ మంత్రి ప్రశంస

లండన్, ఫిబ్రవరి 14— డాలర్ సంక్షోభాన్ని ఎదుర్కొనడంలో 'ధైర్యంగా క్రియాశీలమైన చర్య' తీసుకున్నందుకు బ్రిటిష్ బడ్జెట్ మంత్రి అండోనీ బార్బర్ నిన్న అమెరికాను అభినందించారు.

ఈ పరిస్థితులలో పౌండ్ ప్రస్తుతానికి మార్కెట్ ఫ్లోటింగ్ అయ్యేటట్టుగా 'ఫ్లోట్' అవుతూవుండగలదని ఆయన అన్నారు. అయితే పరిస్థితులు చక్కబడిన తరువాత నిర్ణీతమైన మారకం రేటు నిష్పత్తికే మరలాలని బ్రిటిష్ ప్రభుత్వం ఉద్దేశమని అన్నారు.

ఇండియాలో ఎక్స్ఛేంజి మార్కెట్లలో ప్రతిష్టంభన

బొంబాయి, ఫిబ్రవరి 14— పెద్దఎత్తున తలెత్తిన ప్రపంచ ద్రవ్యసంక్షోభం నేపథ్యంగా ఇండియాలోని విదేశమారక ద్రవ్యం మార్కెట్లు ప్రతిష్టంభనలో చిక్కుకున్నాయి.

ఈ సంక్షోభంవల్ల విదేశాలతో ఇండియా సాగించే వాణిజ్యం దెబ్బతినకుండా వుండేందుకు అక్కడిక్కడి చెయిదు మాటుగా మాత్రం స్టెర్లింగ్‌లో లావాదేవీలు నడుస్తున్నవి.

డాలర్‌లో కాని స్టెర్లింగ్‌లో కాని ఎక్స్ఛేంజి మార్కెట్లలో సాగే బట్టా వ్యాపార లావాదేవీలకు రిజర్వుబ్యాంకి తన మద్దతు పూర్తిగా ఉపసంహరించుకుంది. అయితే, తుది పద్దుబాట్లకు వీలు కల్పించుకుంటూ కొన్నిచోట్ల తాత్కాలికపు రేట్లతో అక్కడికక్కడి స్టెర్లింగ్ క్రయ, విక్రయాలు జరిగిపోతున్నాయి.

మొన్నటినుంచి అమెరికన్ డాలర్లలో స్పెక్యులేషన్‌ను సస్పెండ్ చేసినట్టు రిజర్వుబ్యాంకి ప్రతినిధి చెప్పారు.

ఈ సస్పెన్షన్ ఎంతకాలం కొనసాగగలదో రిజర్వుబ్యాంకి వర్గాలు చెప్పలేక పోతున్నాయి.

స్థూలంగా హర్షం

లండన్, ఫిబ్రవరి 14— కరెన్సీ మార్కెట్లలో తుట్టా వ్యాపారపు (స్పెక్యులేషన్) పెనుభూతాన్ని తొలగించేందుకు దోహదపడవచ్చు నన్న అభిప్రాయంతో అమెరికన్ డాలర్ డీవాల్యుయేషన్‌ను ప్రపంచంలో పెక్కు దేశాలు హర్షించాయి.

ఇది అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థ సంస్కరణకు దారితీయగలదని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వర్గాలు వ్యాఖ్యానించాయి.

నిక్సన్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 14 — అమెరికా ఎదుర్కొంటున్న సమస్యలకు డాలర్ డీవాల్యుయేషన్ ప్రస్తుత పరిస్థితులలో ఒక తాత్కాలిక పరిష్కారమేనని ప్రెసిడెంట్ నిక్సన్ అన్నారు.

మాజీ మంత్రులకు రక్తాక్షరాలతో విజ్ఞప్తి

విజయవాడ విద్యార్థి చర్య

విజయవాడ, ఫిబ్రవరి 14— స్థానిక శాతవాహన కళాశాలలో బి.కాం. మొదటి సంవత్సరం విద్యార్థి, ఇక్కడి కొత్త బావాజీపేట నివాసి కాని సేవా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ బొప్పా వెంకటేశ్వరరావు నేటి మధ్యాహ్నం "ఆంధ్రజ్యోతి"కి సుమారు 14 పంక్తుల లేఖను తన సొంత రక్తంతో లిఖించి ప్రచురణార్థం పంపారు. ఆ లేఖలో ఈ కింది విధంగా వున్నది:

"ఆంధ్ర ప్రాంతంలో ఇంతటి ప్రజా ఉద్యమం చెలరేగుతున్నా, శాంతియుతంగా ఉద్యమాన్ని నిర్వహించే వారిపై నిరంకుశత్వంగా కాల్పులు జరుగుతున్నా, ఎందరు అమాయకులు ప్రాణాలను కోల్పోయినా, భార్యా బిడ్డలను వదలి ఎక్కడో దూరంగా వున్న ఆంధ్ర మంత్రులు ఇకనైనా ఉద్యమంలో చేరాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రభుత్వం తుపాకి గుండులతో గుండెలను చీల్చినా ప్రవహించే ప్రతి రక్తపు బొట్టు 'జై ఆంధ్ర' నినాదం చేస్తుందని హెచ్చరిస్తున్నాను.

ప్రత్యేక రాష్ట్రం వచ్చేవరకు ఆంధ్రులు నిశ్చింతంగరని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను."

నరసరావుపేటలో ఆర్.డి.ఓ. ఘెరావ్

17 మంది మహిళల అరెస్టు

కాగడాలతో యువకుల ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, ఫిబ్రవరి 14 — నిన్న గుంటూరు జిల్లా నరసరావుపేట మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి పి. వెంకట సుబ్బమ్మ, నాయకత్వాన 50 మంది నేడు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతూ ఊరేగింపుగా వెళ్ళి స్థానిక ఆర్.డి.ఓ. శ్రీ ఎస్. బాలాజీ సింగ్‌ను ఇంటివద్ద కార్యాలయానికి హాజరుకాకుండా ఘెరావ్ చేశారు.

పోలీసులు 17 మంది మహిళలను అరెస్టు చేశారు.

కాగడాల పూరేగింపు

నరసారావుపేట, ఫిబ్రవరి 14—ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పరచవలసిందని కోరుతూ మొన్న ఇక్కడ కాగడాలతో పూరేగింపు జరిపారు.

ఊరేగింపులో యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందు భాగాన జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ కాసు వెంగళరెడ్డి, సంయుక్త కార్యాచరణ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. సోమయాజులు, ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎస్. ఆర్. కృష్ణయ్యచౌదరి, శ్రీ కొత్తూరి వెంకటేశ్వర, శ్రీ జానకి సత్యనారాయణ, మహమ్మద్ మొహిద్దిన్ నాయకత్వం వహించారు.

సమ్మె చేస్తున్న పారిశ్రామిక ఉద్యోగులు ఫిబ్రవరి 12 వ తేదీ రాత్రి రెండు నేట్ బస్సులకు నిప్పు పెట్టినట్టు కోయం బత్తూరు వార్త.

"కేంద్రం ఎత్తుగడలకు ఏమాత్రం లొంగరాదు"

అప్రమత్తంగా వుండి, శాంతియుతంగా ఉద్యమాన్ని కొనసాగించాలని శ్రీరంగా సూచన

ఢిల్లీ యాత్రలు అనవసరమని అప్పికట్ల

మహిళల బహిరంగ సభలో ప్రకటన

బాపట్ల, ఫిబ్రవరి 14—

1953 నాటి ఆంధ్రరాష్ట్రం తిరిగి ఏర్పడడం ఖాయమని, అయితే, ఎప్పుడు అనేది అచ్చితంగా ఎవరు చెప్పజాలరని ఆచార్య రంగా మొన్నరాత్రి ఇక్కడకు సమీపంలోని అప్పికట్లలో బ్రహ్మాండమైన మహిళల బహిరంగసభలో చెప్పారు. రిలే నిరాహారదీక్షలు, ఇతర శాంతియుత ఆందోళనాపద్ధతులు కొనసాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

1969 లో తెలంగాణా ప్రజలను కేంద్రం మోసంచేసిందని, మనం కూడా ఆందోళన పరిమించి మామూలు దైనందిన జీవితంలో పడిపోతే ఉద్యమం విఫలమవుతుందని ఆయన అన్నారు. రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తూ వుంటే చివరికి విజయం తథ్యమని ఆయన అన్నారు.

1953 లో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసేవరకు పెద్దలు వైపల్యం చెందారని, ఈసారికూడా పెద్దలు మోసం చేయబోరన్న హామీ ఎక్కడ వున్నదని ఆయన ప్రశ్నించారు.

ప్రజలు సదా చైతన్యంలో జాగరూకులై వుండాలని ఆయన సూచించారు.

ఢిల్లీ యాత్రలు అనవసరమని. అయితే, ప్రస్తుతం ఢిల్లీ వెళ్ళినవారికి అభినందనలు కల్పించరాదని ఆయన వివరించారు.

"మనకు వారుప్రాతినిధ్యం వహించడం లేదు. వారు మనపేర్లు ప్రస్తావించనందుకు వారికి కృతజ్ఞత తెలపాలి. ఢిల్లీ వెళ్ళినవారు శ్రీ సుబ్బారెడ్డిని కూడా నిందలపాలు చేయడానికి ఆయనను ఢిల్లీ రప్పించాలని చూస్తున్నాడు" అని ఆయన అన్నారు.

"వీరు సామాన్యులుకారు. రామాయణ కథ ఒకసారి గుర్తుకు తెచ్చుకొనండి. "జాచెడ్డకోతి వనమెల్ల చెడుస్తుంది" సామెత వీరికి వర్తిస్తుంది.

"అయితే, శ్రీ బి.వి. సుబ్బారెడ్డి కాని, ఇతరులుకాని చలించనక్కరలేదు అంధ్ర రాష్ట్రవిధ్వంస్ పాలకులువారే'అని ఆయన అన్నారు.

అంధ్రోద్యమ నాయకులు 14 వ తేదీన నాగార్జునసాగర్ వద్ద సమావేశమవుతున్నారని ఆ రోజుమంచి అందరు 'ఒకేమాట' చెప్పుతున్నారని ఆయన అన్నారు.

అంధ్రులు అప్రమత్తులై వుండి ఢిల్లీ "మోసపు యత్నాలను" పమ్మి చేయాలని ఆయన అంధ్రులకు మరొకసారి హెచ్చరిక చేశారు.

హింసాత్మక చర్యలను అవలంబించవలసిందిగా తాను ప్రబోధించడం లేదని, శాంతియుత పద్ధతులను విడనాడరాదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అప్పికట్ల మహిళలపట్ల సి. ఆర్. పి. అత్యాచారాలను రద్దుజేయాలని డిమాండ్ చేశారు.

"ఉద్యమాన్ని అపరాధు"

ఈనాటి ఉద్యమం ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాత్రమేకాని, శ్రీమతి ఇందిరా గాంధికి వ్యతిరేకంగా కాదని శ్రీమతి గద్దె కృష్ణకుమారి అన్నారు.

శ్రీమతి గాంధిని పురుషులే నాయకురాలుగా తయారుచేశారని, స్త్రీలు అమెకు ఓటు వేశారని ఆమె అన్నారు, కష్టకులు, కార్మికులు కూడా ఉద్యమంలో పరిపిగా చేరాలని ఆమె విజ్ఞప్తిచేశారు.

విద్యార్థి నాయకుడు శ్రీ పి. కిషోర్ ప్రసంగిస్తూ, నాయకులు ప్రజలను మోసం చేస్తే సహించకూడదని హెచ్చరించారు.

సమైక్యతావాదులు ప్రజలలోనికి వచ్చి తమ వైఖరిని వివరపరచవచ్చునని, వారికి భద్రత కల్పిస్తామని ఆయన అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీమతి అకురాతి రాజేశ్వరి శ్రీమతి ఇందిరా గాంధి విధానాలను విమర్శించారు.

గుంటూరు, పెదకాకాని, తక్కెళ్ళపాడు మున్నగు గ్రామాల నుంచి ఆంధ్ర సేన మహిళా విభాగం, ఆంధ్ర ప్రజాసమితి మహిళా విభాగం శ్రీలు మూడు వందల మంది బస్సులలో అప్పికట్ల వచ్చారు.

సమీప గ్రామాలైన భర్తిపూడి, గుడిపూడి, మర్రిపూడి నుంచి ట్రాక్టర్లలో వందలాది మహిళలు సభకు వచ్చారు.

బాపట్ల నాయకురాలు శ్రీమతి కర్లపూడి కమలాదేవి, గుంటూరులోని ప్రముఖ మహిళలు శ్రీమతులు వి. లీలావతి, సి.హెచ్. కరుణామయి, వి. విజయ, ఎం. భ్రమరాంబ, సూర్యదేవర లలితాంబ, శ్రీయుతులు ముప్పలనేని శేషగిరిరావు, ఇనగంటి రామమూర్తి ప్రభృతులు సభలో ప్రసంగించారు.

ఒరిస్సా అసెంబ్లీ సభ్యుని పార్టీ ఫిరాయింపు

భువనేశ్వర్, ఫిబ్రవరి 14— కాంగ్రెస్ నుంచి ఇటీవల ప్రతిపక్ష పార్టీలలో చేరిన శాసనసభ్యులు శ్రీ లాల్ మోహన్ నాయక్ నిన్న తిరిగి కాంగ్రెస్‌లో చేరారు.

ఈ విషయాన్ని స్పీకర్ శ్రీ ఎస్. కె. కృష్ణ అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ నాయక్ తిరిగి కాంగ్రెసులో చేరడంతో 140 మంది సభ్యులుగల అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ బలం 80 అయింది.

గుంటూరు ఆంధ్రసేన ఆఫీసుపై రెండవసారి పోలీసుల దాడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 14—ఇక్కడి ఆంధ్రసేన ఆఫీసుపై రెండవ రోజు కూడా పోలీసులు దాడిచేసి శాంతియుతంగా ఆఫీసులో కూర్చొని వున్న సిదిమంది "ఆంధ్ర సేన" కార్యకర్తలను అరెస్టుచేశారు.

ఇది శాంతియుతంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్న యువ కార్యకర్తలను రెచ్చగొట్టే చర్యగా గుంటూరుజిల్లా "ఆంధ్రసేన" భావిస్తున్నది.

ఇటీవల ఎవరో విడుదలచేసిన కరపత్రంలో "ఆంధ్రసేన" వారు విప్లవ కార్యక్రమాన్ని చేపడుతున్నారని కొన్ని అపోహలు కల్పించిన పలితంగా ప్రభుత్వం ఈ చర్య తీసుకొంటున్నట్లుగా తెలియవచ్చినది. అటువంటి కరపత్రంలో 'ఆంధ్రసేన'కు ఎటువంటి సంబంధంలేదనితమ విషయం పరిశీలించి ప్రభుత్వంవారి నిర్ణయం తీసుకొనవలెనని గుంటూరు జిల్లా ఆంధ్రసేన కోరుతున్నది.

'జై ఆంధ్ర సేన'కు అభినందనలు

గుంటూరు పట్టణంలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో చిన్నచిన్న సంస్థలన్నీ కలసి "జై ఆంధ్ర సేన"గా ఏర్పడి, సమష్టిగా కృషిచేయడానికి నిశ్చయించినందుకు గుంటూరు జిల్లా "ఆంధ్ర సేన" అభినందనలు తెలుపుతున్నది.

ఈ విషయంలో ఇప్పటికే ఆంధ్ర ప్రాంతం 12 జిల్లాలలోను, హైదరాబాద్‌లోను అత్యంత పెద్ద సంస్థగా ఏర్పడి సమర్థవంతంగా కృషిచేస్తున్న 'ఆంధ్రసేన' కొత్తగా స్వచ్ఛంద సంస్థగా రూపొందించబడినదని, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమం సందర్భంగా పరస్పర సహకారంతో, అవగాహనతో అన్ని సంస్థలు కృషిచేయవలెనని 'ఆంధ్రసేన' వాంఛిస్తున్నది.

పూర్వ విద్యార్థి సంఘం

గుంటూరు, ఫిబ్రవరి 14—శ్రీ కె.సత్యం బాబు అధ్యక్షులు. శ్రీ పి. ఆర్. ఆర్. సి. భూపాల్ ఉపాధ్యక్షులు, శ్రీ టి. మల్లికార్జునరావు కార్యదర్శి, శ్రీ జి. డి. విక్టరీబాబు కోశాధికారిగా ఆంధ్ర క్రిస్టియన్ కాలేజి పూర్వ విద్యార్థి సంఘం ఏర్పడినది. ఈ సంఘంవారు ఒక ప్రకటనద్వారా ఈ కింది విధంగా తెలియచేశారు:

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన పోరాటంలో పూర్వ విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొనడం లేదు. అలా కాకుండా ప్రతి ఒక్కరు బయటకు వచ్చి ఈ ఉద్యమం మనది అని పోరాడాలి. ఆ వాదే మనకు ప్రత్యేక రాష్ట్రం సిద్ధిస్తుంది.

విరుద్యోగులుగా బ్రతికే కంటే మనకు విలువలేని ఈ దేశంలో ప్రాణాలకు విలువలేని ప్రత్యేక ఆంధ్ర కొరకు బలికావడానికి సిద్ధం కావడం మంచిది.

అరెస్టుచేసిన నాయకులను వెంటనే విడుదలచెయ్యాలి. సి.ఆర్.పి.పి వెంటనే ఉపసంహరించాలి.

గుంటూరులో పోలీసు కాల్పులకు గురయిన అమరవీరులకు మా జోహార్లు.

ఎస్.జి.ఓ.లకు ప్రతి ఒక్కరు ఇతోధికంగా సహాయం చేయాలి"

గ్రంథాలయ సంఘం

గుంటూరు, ఫిబ్రవరి 14— గుంటూరు జిల్లా గ్రంథాలయ సంఘ కార్యవర్గం అత్యవసర సమావేశం శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్య గుప్త భవనంలో జరిగినది. సమావేశానికి సంఘం ప్రెసిడెంటు శ్రీ గట్టినేని రామస్వామిచౌదరి అధ్యక్షతవహించారు.

అమాయకులపై అమానుషంగా పోలీసులు జరిపిన కాల్పులపై న్యాయ విచారణను వెంటనే జరిపించవలసిందిగా ప్రభుత్వం వారిని ఈ సంఘంవారు కోరుతూ తీర్మానించారు.

ప్రస్తుతం ప్రత్యేక ఆంధ్ర కొరకు జరుగుతున్న ఉద్యమాన్ని ఈ సంఘంవారు బలపరుస్తూ, సత్వరమే కేంద్ర ప్రభుత్వం వారు ఆంధ్రప్రదేశ్‌ను విభజించి, ఆంధ్రుల ఆశయాన్ని నెరవేర్చవలసినదిగా కోరుతూ వీరు తీర్మానించారు.

టీచర్ల సమ్మె

విజయవాడ, ఫిబ్రవరి 14—ఆంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సి. నీలారామిరెడ్డి, కార్యదర్శి శ్రీ ఎం. వి. శేషాచారి ఈ కింది సంయుక్త ప్రకటన చేశారు:

ఆంధ్ర టీచర్స్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు గుంటూరుజిల్లాలో వివిధ తరగతుల ఉపాధ్యాయులు ఈనెల రెండు నుంచి 15 వ తేదీవరకు సమ్మెలో వున్నారు. తిరిగి 16 నుంచి 21వ తేదీవరకు సమ్మెను కొనసాగించడానికి యాక్షన్ కమిటీ తీర్మానించినది. ఉపాధ్యాయులందరు ఈ నెల 25 వ తేదీవరకు సమ్మెను జయప్రదంగా కొనసాగించవలసినదిగా విజ్ఞప్తిచేస్తున్నాం.

ఆంధ్ర టీచర్స్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు శ్రీ సి. నీలారామిరెడ్డి, శ్రీ వి. బాలకరరావు మరొక ప్రకటనలో, 16వ తేదీ 12 గంటలకు విజయవాడలోని కాకాని టీచర్స్ గిల్డ్ హాలులో, 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఒంగోలు మునిసిపల్ హైస్కూల్‌లో ఆంధ్ర టీచర్స్ యాక్షన్ కమిటీ సమావేశం జరుగుతుందని తెలిపారు.

శ్రీ శరిన్ సలహాకు తెలంగాణా టీచర్ల తిరస్కృతి

16 నుంచి 20 వరకు సమ్మె కొనసాగింపుకు కార్యాచరణ మండలి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14— రేపటి నుంచి సమ్మె చేయాలని తెలంగాణా టీచర్ల కార్యాచరణ మండలి చేసిన విజ్ఞప్తిని మార్చుకొనవలసిందిగా గవర్నర్ సలహాదారు శ్రీ శరిన్ ఇచ్చిన సలహాను కార్యాచరణమండలి తిరస్కరించింది.

శ్రీ శరిన్ సలహా గురించి వ్యాఖ్యానిస్తూ మండలి, విద్యార్థుల విద్యా సంవత్సరాన్ని కాపాడడంలో టీచర్లు ఎవరికి వెనుకబడికూడదని చెప్పింది, అయితే టీచర్లు, విద్యార్థులు, మొత్తం తెలంగాణా ఉపాధ్యాయవర్గం విద్యార్థుల ప్రస్తుత విద్యాసంవత్సరపు జీవితం గురించేగాక, మొత్తం తమ భవిష్యత్తు గురించే ఆందోళన చెందుతున్నారనిమండలి చెప్పింది.

16 నుంచి 19 వరకు సమ్మెను పూర్తిగా జయప్రదం చేయవలసిందిగా మండలి తెలంగాణా టీచర్లకు విజ్ఞప్తి చేసింది.

తమిళనాడులోని ప్రయాణీకుల రవాణా సర్వీసులను అయిదేళ్ళలో పూర్తిగా జాతీయం చేయడానికి ఉద్దేశించిన బిల్లును ఫిబ్రవరి 13 వ తేదీన అసెంబ్లీ ఆమోదించినట్టు మద్రాసు వార్త.

దినవాక్యం

ప్రస్తుత ఉద్యమం: యువజన కాంగ్రెసు భావన

భౌగోళికంగా, ప్రాదేశికంగా రాయలసీమకు, ఆంధ్రకు గల వ్యత్యాసం వున్నది. అందువల్ల రాజధాని నిర్మాణంలో కాని, మంత్రివర్గం ఎన్నికలో కాని, ఉద్యోగాలు, విద్యుత్ కేటాయింపులో కాని కొన్ని అనివార్యమైన చిక్కులు ఈ ఇరుప్రాంతాల పొత్తువల్ల ఏర్పడవచ్చు. రాయలసీమ అభివృద్ధి తోడ్పడ కొనసాగడానికి ఆంధ్రులు ఆర్థికరీతిలో దుష్టధం కావచ్చు. కనుక ఈసమస్యకు ఎంతో కాలం మనకాలంపోవచ్చునని అభిప్రాయపడుతున్నాము.

నదీజలాల విషయంలో, సమగ్ర ఆంధ్రలో నిర్మించిన ప్రకృత్య, ప్రయోజనాలు రంగ పరిశీలనలు, వాటి ఆదాయం వ్యవహారం అలోచించవలసివుంటుంది. అయితే రాష

ఢిల్లీలో ప్రధానితో ముగ్గురు మాజీమంత్రుల చర్చలసరళి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13— ఆంధ్రప్రాంతంలో ప్రస్తుత చర్చలకు వ్యక్తిచెప్పినప్పుడు మాత్రమే ఎట్టి పరిష్కారాన్ని అయినా పరిశీలించడం సాధ్యపడుతుందని ప్రధాని నేడు తనను కలుసుకున్న ముగ్గురు ఆంధ్ర మాజీ మంత్రులకు చెప్పినట్టు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులపై సంప్రతింపులను ఇప్పటివరకు స్పష్టమైన పద్ధతిని దేన్నీ రూపొందించినట్టు కానరావడం లేదు.

చర్చలకు శ్రీ టి. వి. సుబ్బారెడ్డితోపాటు సంయుక్త కేంద్ర కార్యాచరణ సంఘంలోని ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించాలని శ్రీ జనారెడ్డి, ఆయన సహచరులు అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

ఇంతవరకు శ్రీ టి. వి. సుబ్బారెడ్డికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీనుంచి ఎట్టి ఆహ్వానం వెళ్ళలేదు.

శ్రీ టి. వి. సుబ్బారెడ్డిని ప్రధాని ఆహ్వానించినపక్షంలో ప్రతిపక్షనాయకులను కూడా ఆహ్వానించవలసి వుంటుందని అనుకుంటున్నారు.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు, శ్రీమూరిరాజుగారలు గురువారంనాడు ఇక్కడి నుంచి బయలుదేరగలరని, శ్రీ జనారెడ్డి శుక్రవారం బయలుదేరగలరని అనుకుంటున్నారు.

నీరు ప్రధానితో తాము జరిపిన చర్చల గురించి మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డికి వివరిస్తారు.

శ్రీ సుబ్బారెడ్డి కాంగ్రెసువాదిగా తమ పార్టీ అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్ శర్మతో చర్చలకు ఢిల్లీ రాగలరో లేదో వేచిచూడవలసివుంది.

కాంగ్రెసువాదులు ఆంధ్ర సంయుక్త కార్యాచరణ సమితికి దూరంగా వుండడం అవసరమని నాయకులు భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఆంధ్ర సమస్యకు వెంటనే పరిష్కారం కనుగొనగలరని ఎవరూ భావించడంలేదు.

నిర్దిష్టంగా ఏదైనా పరిష్కారానికి రావడానికి ముందు ఇంకా పెక్కుసార్లు చర్చలు జరగవలసివుంది.

ఆంధ్ర కాంగ్రెసు నాయకుల మధ్య ఏకాభిప్రాయం లేదని ఇక్కడ నాయకులు భావిస్తున్నారు. కొంతమంది తీవ్రవాదులుగా వుండగా మరికొంతమంది "మోడరేట్"వాదులని, మరికొంతమంది పక్కా రాష్ట్రమే వుండాలని ఇప్పటికీ అభిప్రాయపడుతున్నారని ఇక్కడి కాంగ్రెసు నాయకులు అభిప్రాయపడుతున్నారు.

ప్రణాళిక సమ్మెచేస్తున్న ప్రభుత్వోద్యోగులు తిరిగి పనిలోకి చేరడానికి అవకాశం చెందుతున్నట్టు ఢిల్లీ వర్గాలవారు భావిస్తున్నారు. అందరూ పరిస్థితి పూర్తిగా అదుపులో వున్నదని కూడా వీరు అభిప్రాయపడుతున్నారు.

విభజనకు కేంద్రం పై ముఖ్యం

ఆంధ్రప్రదేశ్ విభజన జరిగితే దాని ప్రభావం ఇతర ప్రాంతాలపై కూడా వుండగలదన్న అభిప్రాయంతో రాష్ట్ర విభజనను నివారించాలని కేంద్రప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్టు అభిజ్ఞ వర్గాలవారు చెప్పినట్టు యు. ఎన్. ఐ. వార్తా సంస్థ తెలియజేస్తున్నది.

రాష్ట్ర విభజనపై త్వరపడి ఎట్టి నిర్ణయం జరిగినా దాని పరిణామాలు మొత్తం దేశంపై వుండగలవని, అందువల్ల ఈ విషయంలో కేంద్రం ఎట్టి నిర్ణయం గైకొనబోదని తెలుస్తున్నది. రానున్న పదేళ్ళవరకు దేశసాంఘిక ఆర్థిక పురోగతికి దీనివల్ల ఆటంకం ఏర్పడగలదని భావిస్తున్నారు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు కొత్తగా కమిషన్‌ను ఏర్పాటుచేయాలని కోరుతూ దేశ వ్యాప్తంగా ఆందోళనకు జనసంఘ్ నిర్ణయించడం, ఉత్తరప్రదేశ్ విభజన జరగాలని భారతీయ క్రాంతిదళ్ కోరడంతో ఆంధ్రప్రదేశ్ విభజన సమస్యపై కేంద్రం పైభాగం మరింత జటిలమైనట్టు అవర్గాలవారు చెబుతున్నారు.

ఇవాళ ప్రధానితో చర్చలు జరిపిన ముగ్గురు ఆంధ్ర నాయకులు నేడు కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మను కూడా కలుసుకొనవలసివుంది. కాని, అది రేపటికి వాయిదా పడింది.

స్వేచ్ఛానగరంగా హైదరాబాద్

హైదరాబాద్‌ను స్వేచ్ఛానగరంగా ప్రకటించే విషయాన్ని పరిశీలించాలని కేంద్రానికి కొంతమంది సూచించినట్లు తెలుస్తున్నది

అయితే ఎట్టి ప్రతిపాదనకైనా ఎక్కడ ఆంధ్రానికి ముందుగా సాధారణ పరిస్థితి నెలకొనవలసి వుంటుందని కేంద్రం అభిప్రాయపడుతున్నదని.

కాంగ్రెసు అధిష్ఠానవర్గం సంప్రతింపులు జరపడానికిగాను మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, అయన సహచరులు శ్రీ టి అంజయ్య, శ్రీ పి. నరసారెడ్డి ప్రభృతులుకూడా ఇక్కడే వున్నారు.

ప్రధానితో తెలంగాణా నాయకుల చర్చలు

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో హోంమంత్రి డాక్టరు దేవాసందరావు నేడు చర్చలు జరిపారు

హోంమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన శ్రీ కె రాజమల్లుగారూ ప్రధానితో చర్చలు జరిపారు

రాష్ట్రప్రభుత్వం బూరిజం శాఖ మాజీ మహామంత్రి డాక్టర్ పి. హెచ్. దేవాసందరావు ఇక్కడి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని, కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మను కలుసుకున్నారు.

అంధ్రప్రదేశ్ విభజన ఆ రాష్ట్ర ప్రజల ప్రేయస్సును మంచిదికాదని శ్రీ దేవానందరావు రాష్ట్రపతికి చెప్పినట్టు తెలుస్తున్నది

డాక్టర్ దేవానందరావు రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌ను కూడా కలుసుకొని ఆంధ్ర ప్రాంతంలో పరిస్థితిపై తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ శంకరగిరి గార్లతోకూడా డాక్టర్ దేవానందరావు చర్చలు జరిపారు.

అంధ్రప్రదేశ్ విభజన ఆ రాష్ట్ర ప్రజల ప్రేయస్సును మంచిదికాదని శ్రీ దేవానందరావు రాష్ట్రపతికి చెప్పినట్టు తెలుస్తున్నది

డాక్టర్ దేవానందరావు రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌ను కూడా కలుసుకొని ఆంధ్ర ప్రాంతంలో పరిస్థితిపై తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ శంకరగిరి గార్లతోకూడా డాక్టర్ దేవానందరావు చర్చలు జరిపారు.

ఏప్రిల్ నెలలో తెలంగాణా ప్రాంతంలో పరీక్షలు

శ్రీ శరీన్ ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14— తెలంగాణా ప్రాంతంలో పాఠశాలలు సాధారణంగా నడిచే, ఏప్రిల్ నెలలో పరీక్షలు జరుపవచ్చునని గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ నేడిక్కడ సూచించారు.

ప్రస్తుతానికి దాదాపుగా సగంకోర్సులు పూర్తిఅయ్యాయి.

మూర్చి మాసాంతానికి మిగతా కోర్సులు పూర్తిచేసే అవకాశం వుందని అయన తెలియజేశారు.

'సమ్మెలో పాల్గొనాలనే వొత్తిడులు వస్తున్నట్లు కొందరు ఉపాధ్యాయులు ప్రతిపాదనకి లేఖలు వ్రాస్తున్నారు. గత ఉద్యమంలో పాల్గొనడంవల్ల ఒక విద్యాసంవత్సరం నష్టపోయాము. విద్యా సంస్థలు మూసివేయవద్దు అని కోరుతూ విద్యార్థులు కూడా ప్రభుత్వానికి విన్నవించుకున్నారు" అని శ్రీ శరీన్ తెలియజేశారు.

తెలంగాణా ప్రాంతంలో ఉపాధ్యాయులు సమ్మెలో దిగకూడదని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తున్నది.

ఒ లిదులు, బెదరింపుల నుంచి ఉపాధ్యాయులకు ప్రభుత్వం తగు రక్షణ కల్పిస్తున్నది అని శ్రీ శరీన్ హామీ యిచ్చారు.

తోటి ఉపాధ్యాయులు సమ్మెలోకి దిగకుండా మిగతా ఉపాధ్యాయులు ప్రయత్నించాలని అయన విజ్ఞప్తి చేశారు.

యు.పి.లో కాంగ్రెస్ నాయకుని హత్య

లక్నో, ఫిబ్రవరి 14 — మాజీ ఎం.ఎల్.ఎ; ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు శ్రీ రాజ నారాయణ్ మిశ్రాను నిన్న ఆయన ఇంటివద్ద నలుగురు దుండగులు కాల్చి చంపారు.

గుండగులు శ్రీ మిశ్రా ఇంటిలో ప్రవేశించి ఈ అఘాయిత్యం చేసినట్టు పోలీసులు చెప్పారు.

శ్రీ మిశ్రా కేంద్ర మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ బావమరిది.



అమలాపురంలో కాపీ, గ్రిర్ పర్కర్స్ ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ జరిపిన ఉరేగింపు

విజయవాడలో ముమ్మరంగా పికెటింగ్: 91 మంది అరెస్ట్

రైల్వే స్టేషన్‌వద్ద, మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌వద్ద తీవ్ర ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 14 — పట్టణంలో నేడు పలుచోట్ల ఆంధ్రోద్యమకారులు పికెటింగ్ చేయగా పోలీసులు 91 మందిని అరెస్టుచేశారు అందులో 27 మంది మహిళలు, 64 మంది యువకులు కలరు.

నేడు శలవు రోజు అయినా రైల్వే డివిజన్ కార్యాలయానికి పోయే మూడు ముఖ్యమయిన కూడలి రోడ్డులో యువతీ యువకులు పికెటింగ్ చేసి అరెస్టయ్యారు,

నేడు స్టేషన్ వద్ద జరిగిన పికెటింగ్‌లో ఆంధ్ర యువసేన, ఆంధ్ర అమరసేన, ఆంధ్ర ఉమన్సు ఆర్గనైజేషన్, స్వతంత్ర సేన, ఆంధ్ర వాయుసేన, యూత్‌కాంగ్రెస్, విద్యార్థి యువజన సమాఖ్య ఆధ్వర్యాన కృష్ణలంక మహిళా మండలి, జై ఆంధ్ర స్పోర్ట్స్ మెన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మూడవ పట్టణ పోలీసు స్టేషన్‌వద్ద పికెటింగ్

మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌వద్ద ఆంధ్ర సంఘర్ష సమితి సభ్యులు శ్రీ వీరమాదనేని సుబ్రహ్మణ్యేశ్వరరావు నాయకత్వాన నేటి ఉదయం పికెటింగ్ చేయగా పోలీసులు 18 మందిని అరెస్టు చేశారు.

ఉరేగింపులు

నేటి ఉదయం విజయవాడ పైన్ పేట ఎలక్ట్రికల్ వర్కర్సు ఆధ్వర్యాన ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ పిడబ్ల్యు డి, గ్రౌండ్సు వద్దనుంచి ఉరేగింపు జరిపారు.

ఉరేగింపు వీనెంటు రోడ్డు, గాంధీ నగరం, అమృత రోడ్డు, లోబిడ్డీ మీదుగా కాశేశ్వరరావు మార్కెట్, సామరంగబాబ్, కొత్తపేట, రాయల్ హోటల్ మీదుగా పాత బస్టాండ్ అంతా తిరిగి గవర్నర్‌పేట పెంటరుకు చేరుకున్నది.

ఉరేగింపులో మృతవీరులకు జోహార్లు అర్పిస్తూ, ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కావాలని, సి.ఆర్.పి.సి ఎంక్వయిరీలాలని నినాదాలు చేశారు.

అక్కడ జరిగిన సభలో శ్రీయుతులు సరగడ అప్పారావురెడ్డి, గదె రామారావు, పి. వెంకటేశ్వరరావు, ఎదుకేశ్వరం రామారావు, కృష్ణారావు ప్రభృతులు ప్రసంగిస్తూ సంగ్రామపథంలో నిర్మించబోయే మృతవీరుల స్తూపానికి ప్రజలు విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు.

నేటి ఉదయం పెట్రోలు కంపెనీ లీలద్దు ఉరేగింపు జరిపారు. ఉరేగింపు పట్టణంలోని ముఖ్య వీధుల ద్వారా వెళ్ళింది.

విజయవాడలో ఫిలిం డిస్ట్రిబ్యూటర్ల ప్రదర్శన

విజయవాడ, ఫిబ్రవరి 14 — ప్రత్యేకాంధ్ర కోరుతూ ఇటీవల పట్టణంలో అంధ్ర పిలింఛాంబర్ ఆధ్వర్యంలో జరిగిన ఉరేగింపులో ఈ క్రింద పేర్కొన్నవారు బాధా పాల్గొన్నారు.

మెస్సర్స్ ప్రీమియర్ ఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, జ్యోతి ఫిలిమ్స్, జ్యోతి పిక్చర్స్, పద్మియా టాకీ డిస్ట్రిబ్యూటర్స్, భరత్ పిక్చర్స్, పద్మా పిక్చర్స్,

చిత్రా డిస్ట్రిబ్యూటర్స్, శ్యామల పిక్చర్స్, దుర్గా ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్, పూర్ణా ప్రొడక్షన్స్, ఆనందం ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్, ఇంటర్నేషనల్ పిక్చర్స్, నవ భారత్ పిక్చర్స్, రాయలఫిలిమ్స్, సుజాత పిక్చర్స్, లీలా ఫిలిమ్స్, రామమోహన్ ఫిలిమ్స్ ప్రైవేటు లిమిటెడ్.

సత్తెనపల్లిలో మహిళల నిరసన ప్రదర్శన, సభ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 14—గుంటూరు జిల్లా సత్తెనపల్లి జై ఆంధ్ర మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి కొడాలి ఉమాదేవి, కోశాధికారి శ్రీమతి రావెల రాధామణి, కార్యదర్శి శ్రీమతి వి. ప్రభావతి, సంయుక్త కార్యదర్శి శ్రీమతి కందిమళ్ళ అంజమ్మ ఈ కింది సంయుక్త ప్రకటన చేశారు.

"ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి పిలుపు మనుసరించి, తాలూకా సంయుక్త కార్యాచరణ సమితి శిబిరంలో మూడుపందలమంది మహిళలు అతిప్రశాంతంగా ఐదవ రోజున సామూహిక నిరాహార దీక్ష జరుపుతున్న సమయంలో సత్తెనపల్లి పోలీసు అధికారులు, సి. ఆర్. పి. సి పిలిపించి, వారిలో నైతికవిహారం కొనించి, శిబిరంపై పోలీసులు దాడిచేయడం గర్హనీయం.

ఆంగ్ల ప్రభుత్వం కాలంలో కూడా మహిళా సత్యాగ్రహులను ఈ విధంగా పోలీసులు దుర్మనుతనంగా దాడిచేయడం చరిత్రలో కని. విని ఎరుగం.

ఇది సభ్యనాగరికతకే కాదు. ప్రధాని శ్రీమతి ఇందిర వ్యక్తిత్వానికి, పాలనకు కళంకం సమకూర్చేదిగా వున్నది.

అత్యధిక సంఖ్యలో శ్రీమతి ఇందిరా గాంధి విజయాన్ని కోరి కృషిచేసిన ఆంధ్ర మహిళాలోకంపై ఇలాంటి దాడులాలుచేయడం మేమే కాదు, ప్రకృతి, దేవుడుకూడా క్షమించరు

నిరసన ప్రదర్శన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 14— మొన్న సత్తెనపల్లిలో సామూహిక నిరాహారదీక్ష సాగిస్తూన్న సత్యాగ్రహులపై పోలీసులు దుర్మనుగా ప్రవర్తించి, కార్యాచరణసమితి అధ్యక్షులు డాక్టరు రావెల వెంకట్రావు, కార్యదర్శి డాక్టరు రాము, సంయుక్త కార్యదర్శి శ్రీ కందిమళ్ళ వీరరాఘవయ్య, శ్రీ వి. సుబ్బారావు, శ్రీ కె. సాంబశివరావు ప్రభృతులను అరెస్టుచేసిన సందర్భంగా మటనాడు ఇక్కడి జై ఆంధ్ర మహిళా విభాగంవారు పెద్ద ఎత్తున కేవలం మహిళా సమావేశం నిర్వహించారు.

సత్తెనపల్లి, ఫిబ్రవరి 14—గుంటూరు జిల్లా సత్తెనపల్లి జై ఆంధ్ర మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి కొడాలి ఉమాదేవి, కోశాధికారి శ్రీమతి రావెల రాధామణి, కార్యదర్శి శ్రీమతి వి. ప్రభావతి, సంయుక్త కార్యదర్శి శ్రీమతి కందిమళ్ళ అంజమ్మ ఈ కింది సంయుక్త ప్రకటన చేశారు.

"ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి పిలుపు మనుసరించి, తాలూకా సంయుక్త కార్యాచరణ సమితి శిబిరంలో మూడుపందలమంది మహిళలు అతిప్రశాంతంగా ఐదవ రోజున సామూహిక నిరాహార దీక్ష జరుపుతున్న సమయంలో సత్తెనపల్లి పోలీసు అధికారులు, సి. ఆర్. పి. సి పిలిపించి, వారిలో నైతికవిహారం కొనించి, శిబిరంపై పోలీసులు దాడిచేయడం గర్హనీయం.

ఆంగ్ల ప్రభుత్వం కాలంలో కూడా మహిళా సత్యాగ్రహులను ఈ విధంగా పోలీసులు దుర్మనుతనంగా దాడిచేయడం చరిత్రలో కని. విని ఎరుగం.

ఇది సభ్యనాగరికతకే కాదు. ప్రధాని శ్రీమతి ఇందిర వ్యక్తిత్వానికి, పాలనకు కళంకం సమకూర్చేదిగా వున్నది.

అత్యధిక సంఖ్యలో శ్రీమతి ఇందిరా గాంధి విజయాన్ని కోరి కృషిచేసిన ఆంధ్ర మహిళాలోకంపై ఇలాంటి దాడులాలుచేయడం మేమే కాదు, ప్రకృతి, దేవుడుకూడా క్షమించరు

బ్రాహ్మణేతరులలో రిలే నిరాహార దీక్షలు

కాకినాడ, ఫిబ్రవరి 14— ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోరుతూ ఇక్కడ జరుగుతున్న రిలే నిరాహారదీక్షలలో 11వ రోజున శ్రీ ఎట్టి చిన్నగురుమూర్తి, టి. నాగేశ్వరరావు, కె. హన్మంతరావు 12వ రోజున శ్రీయుతులు పి. సీతారామస్వామి, ఎస్. వీరయ్య, రామారావు పాల్గొన్నారు.

కాకాని బ్రిగేడ్ నిరసన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 14— తాలుకా కాకాని బ్రిగేడ్ అధ్యక్షులు శ్రీ దాసరి రవీంద్రనాథ్, కార్యదర్శి శ్రీ కె. సాంబశివరావు, తాలూకా సంయుక్త కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ కందిమళ్ళ వీరరాఘవయ్య, తాలూకా విద్యార్థి కార్యాచరణ సమితి అధ్యక్షులు పేర్ సుబాని సంయుక్త ప్రకటన చేస్తూ ప్రశాంతంగా సామూహిక నిరాహార దీక్ష కొనసాగించే వారిపై దౌర్జన్యంగా దాడిజరిపి, అక్రమంగా లాఠీచార్జి జరిపిన పోలీసుల నిరంకుశత్వాన్ని ఖండించారు.

బాలసేన స్థాపన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 14— ఎనిమిదేండ్ల లోపు వయస్సు కల పిల్లలు ప్రత్యేకాంధ్ర ఉద్యమానికి మద్దతునిస్తూ "బాలసేన"గా ఏర్పడి "జై ఆంధ్ర" నినాదాలు చేస్తు సుమారు పందమంది మొన్న ఉరేగింపు జరిపారు.

ప్రత్యేకాంధ్ర కోసం పార్లమెంటు ఎదుట ఆమరణ దీక్ష

శ్రీ యార్లగడ్డ వెంకన్న చౌదరి ఢిల్లీ పయనం

చీరాల, ఫిబ్రవరి 14— మూడు కోట్ల ఆంధ్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ, ప్రత్యేకాంధ్రకోసం ఆందోళన సందర్భంగా ప్రస్తుతం రాష్ట్రంలోని పరిస్థితి గురించి పార్లమెంటు సభ్యులు, ప్రధాని తెలుసుకునే నిమిత్తం తాను పార్లమెంటు ఎదుట సమావేశం జరిగే రోజు 19 తేదీన పార్లమెంటుకు ముందు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించనున్నట్టు చీరాల సమీపంలోని కొరంచేడు వాస్తవ్యులు, సంఘసేవా తత్పరులు శ్రీ యార్లగడ్డ వెంకన్న చౌదరి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈయన ప్రస్తుత పరిస్థితిని గురించి తమ నిర్ణయాన్ని గురించి ప్రధానికి ఒక లేఖ వ్రాశారు.

పార్లమెంటు భవనం ముందు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించబడానికి తాను ఢిల్లీ వెడుతున్నట్టు ఆయన చెప్పారు

ఢిల్లీ ఆంధ్ర సంఘంతో ఈయనకు సంబంధం వుండేది.

(1 వ పేజి తరువాయి)

అలా సమ్మె చేసే ప్రజలకు కష్టాలు మరింతగా పెరుగుతాయని, ఇప్పటికే ప్రజలిస్తున్న సమస్య మరింత తీవ్రమవుతుందని మాజీ రాష్ట్ర మంత్రి శ్రీ హయగ్రీవాచారి తెలంగాణా ఎన్. జి. ఓ. లకు విజ్ఞప్తి చేశారు.

ఉద్రిక్తలోకల్లా క్లిష్టమైన దశలో ఆంధ్ర ప్రదేశ్ వుందని, రాష్ట్రం తీవ్రమైన దుర్భిక్షం. నీరు, ఆహారధాన్యాలు, విద్యుత్ కొరతలను ఎదుర్కొంటున్నదని, ఈపరిస్థితులలో ప్రజలకు ప్రాథమికావసరాలు తీర్చేందుకు జరిగే కృషికి విఘాతం కలిగించే చర్యలకు పాల్పడడం అనాలోచితం. అసమంజసమని అయన పేర్కొన్నారు.

ఆంధ్ర. తెలంగాణా ప్రాంతాల ప్రజా సమస్యలు, మనోభావాలు, అవసరాలను కేంద్రప్రభుత్వం గుర్తించినదనడానికి ఎట్టి సందేహంలేదని శ్రీ హయగ్రీవాచారి అన్నారు.

విధేయులను తొలగిదానికి, ప్రధాని ఇందిర క్రియాశీలక నాయకత్వంవల్ల ఏర్పాటు చేసిన ఉదయప్రాంతాల ప్రజా ప్రతినిధులలో ఉన్నతస్థాయి చర్చలు జరుగుతున్నాయని అయన అన్నారు.

రాష్ట్రపతి పరిపాలనను ఏ విధంగా ఏలా వున్నా సాధారణ పరిస్థితులను నెలకొల్పడానికి సమ్మెలు బహిష్కరణలు, ఇండిలులాంటి ఆందోళన విధానాలను విరమించడం ప్రజలకే మంచిదని, ఎందువల్లనంటే అటువంటి విధానాలు ప్రజాలకి చెడరగొడతాయని అన్నారు.

విజయవాడలో ఫిలిం డిస్ట్రిబ్యూటర్ల ప్రదర్శన

విజయవాడ, ఫిబ్రవరి 14 — ప్రత్యేకాంధ్ర కోరుతూ ఇటీవల పట్టణంలో ఆంధ్ర పిలింఛాంబర్ ఆధ్వర్యంలో జరిగిన ఉరేగింపులో ఈ క్రింద పేర్కొన్నవారు బాధా పాల్గొన్నారు.

మెస్సర్స్ ప్రీమియర్ ఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, జ్యోతి ఫిలిమ్స్, జ్యోతి పిక్చర్స్, పద్మియా టాకీ డిస్ట్రిబ్యూటర్స్, భరత్ పిక్చర్స్, పద్మా పిక్చర్స్,

చిత్రా డిస్ట్రిబ్యూటర్స్, శ్యామల పిక్చర్స్, దుర్గా ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్, పూర్ణా ప్రొడక్షన్స్, ఆనందం ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్, ఇంటర్నేషనల్ పిక్చర్స్, నవ భారత్ పిక్చర్స్, రాయలఫిలిమ్స్, సుజాత పిక్చర్స్, లీలా ఫిలిమ్స్, రామమోహన్ ఫిలిమ్స్ ప్రైవేటు లిమిటెడ్.

శ్రీ వి. వి. గిరి బెంగుళూరు రాక

బెంగుళూరు, ఫిబ్రవరి 14—నగరంలో రెండు రోజుల బ్యూటనకై రాష్ట్రపతి వి.వి గిరి నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

శ్రీ గిరి నేటి సాయంత్రం రాజాజీనగర్‌లోని ఆటోమొబైల్ ట్రయినింగ్ స్కూల్‌లో శ్రీ జి.డి.నాయుడు హాలుకు ప్రారంభోత్సవం చేస్తారు. రేపు నగర్ ధాపలోగల బెంగుళూరు యూనివర్శిటీ అడ్మినిస్ట్రేటివ్ బ్లాకును ప్రారంభోత్సవం చేస్తారు.

తిరిగి రేపు ఉదయం మద్రాసు వెడతారు.

పొగాకు రైతుల ఇబ్బందులు: ఒంగోలు ఎం. ఎల్. ఎ. విజ్ఞప్తి

ఒంగోలు, ఫిబ్రవరి 13—పొగాకు హార్వెస్టింగ్ వివయంలో ప్రత్యేకాంధ్రోద్యమం కారణంగా ఏర్పడిన ఇబ్బందులు సమ్మెలు శ్రీ ఆలేటి కోటయ్య, శ్రీ దాసరి ఏకాశం ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

పొగాకు పంటపై ఆధారపడి వందలాది రైతులు, కూలీలు జీవనం సాగిస్తున్నారని, వీరి కార్యక్రమాలకు ఇబ్బంది కలిగితే ప్రత్యేకాంధ్ర నాదనలో జాప్యం జరుగుతుందని వారు పేర్కొన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను స్తంభింపజేయాలేకానీ, సామాన్యులు, కూలీలకు ఇబ్బంది కలిగించరాదని వారు విజ్ఞప్తిచేశారు.

తెలంగాణాకు ఆంధ్ర నుంచి సరకుల రవాణా నిరోధం

యువజన నాయకుల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14— తెలంగాణా ప్రాంతానికి, ఆంధ్ర నుంచి వస్తువులు రాకుండా అక్కడి ఉద్యమకారులు నిరోధించడాన్ని, యువజన, విద్యార్థుల సంయుక్త కార్యాచరణ సమితి అధ్యక్షి, ఉపాధ్యక్షులు శ్రీ కె. సుధాకర్, ఎ. అశోక్ కుమార్ తీవ్రంగా ఖండిస్తూ నేడొక ప్రకటన చేశారు.

వస్తువుల రవాణాను నిరోధించడం కొనసాగించేటంలో వారికి తెలంగాణా ప్రజలు గుణపాఠం నేర్పగలరని వారు హెచ్చరించారు.

ఆంధ్రప్రాంతంలోపలి తెలంగాణా ప్రాంతంలో పరిస్థితి విషమించక ముందే రాష్ట్ర విభజన చేయాలనివారు ప్రధాని శ్రీమతి గాంధికి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా గ్రామ వికాస అధికారులు ఈనెల 16 వ తేదీ నుంచి మారుమూలప్రాంతంవరకు సమ్మెలో పాల్గొంటారని, వంటం అధ్యక్షులు శ్రీ జి. హనుమంతరెడ్డి నేడొక ప్రకటన చేశారు.

తెలంగాణా ఉద్యోగుల కార్యాచరణ సమితి ఇటీవల ఇచ్చిన పిలుపునుసరించి విధి బహిష్కరణం తీసుకున్నారు.

ఆంధ్ర ప్రాంతం ప్రజలతోపాటు తెలంగాణా ప్రజల ప్రత్యేకవాద ఉద్యమాన్ని ఉధృతం చేయాలని, డాక్టర్ ఎం. చెన్నారెడ్డిని కోరుతూ "లంధ్ర యువసేన" హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు శ్రీ చిగురుపాటి శంకరరావు ఒక లేఖ వ్రాశారు.

1969లో తెలంగాణా ఉద్యమం సందర్భంలో అంధ్రులు ఏమీ పాటించుకోకుండా వుండి చేసిన పొరపాట్లను ఇపుడు తెలంగాణా ప్రజలు చేయవలదని ఆయనకోరారు.

తెలంగాణా ఉపాధ్యాయ సంఘం సభ్యులు ఈ నెల 16 న సామూహిక నిరాహారదీక్షలలోను, 19 న సమ్మెలోను పాల్గొంటారని ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ టి. ఏకల్‌రావు నేడొక ప్రకటనలో వెల్లడించారు.

వరంగల్లులోని ఉద్యోగ్‌నగర్ కాలనీలో ఆంధ్ర ఎన్. జి. ఓలు వ్రారంభించిన రిలే నిరాహారదీక్ష శిబిరంలో నేడు అయిదవ రోజున అడుగుడు ఉద్యోగులు. అడుగుడు విద్యార్థులు పాల్గొన్నట్టు ఆర్గనైజర్ శ్రీ కె. వి. బి కర్మ తెలియజేశారు.

అనపర్తిలో కాగడాల ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అనపర్తి, ఫిబ్రవరి 14 — ప్రత్యేకాంధ్ర సాధనకోసం నిన్న రాత్రి ఇక్కడి పెద్ద కాదాల ప్రదర్శన జరిగింది. దీనిలో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

నిన్న అర్ధరాత్రి ప్రారంభమైన ఈ కాగడాల ప్రదర్శన పట్టణ వీధులలో తెల్లవారే వరకు కొనసాగింది. ఈ ఉరేగింపును క్రమశిక్షణతో కొంతియుతంగా నిర్వహించారు.

శ్రీ గొలుగూరి రామారెడ్డి, శ్రీ ఎం. సి హెచ్. జగన్నాధాచార్యులు, శ్రీ నల్లమిల్లి వీరారెడ్డి ప్రభృతులు ఈ ఉరేగింపుకు నాయకత్వం వహించారు.

ఈ ప్రదర్శన ముందు ప్రత్యేకాంధ్రవిద్యార్థి వరకు పోరాటాన్ని కొనసాగించగలమని యువకులు ప్రతిజ్ఞ చేశారు.

నిరాహారదీక్షల కొనసాగింపు

నేటికి 113 రోజులుగా అనపర్తిలో విద్యార్థులు రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు.

నేటికి ఆరురోజులుగా శ్రీ గొల్లగూడ కృష్ణాంజనేయరెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు. ఆయన ఇప్పటికి ఎనిమిది పౌండ్లు బరువు కోల్పోయారు.

రాయలు సహకరించాలని ఒంగోలు శాసనసభ్యులు శ్రీ ఆలేటి కోటయ్య, శ్రీ దాసరి ఏకాశం ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

పొగాకు పంటపై ఆధారపడి వందలాది రైతులు, కూలీలు జీవనం సాగిస్తున్నారని, వీరి కార్యక్రమాలకు ఇబ్బంది కలిగితే ప్రత్యేకాంధ్ర నాదనలో జాప్యం జరుగుతుందని వారు పేర్కొన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను స్తంభింపజేయాలేకానీ, సామాన్యులు, కూలీలకు ఇబ్బంది కలిగించరాదని వారు విజ్ఞప్తిచేశారు.

గుంటూరులో ప్రత్యేకాంధ్రను కోరుతూ జరిపిన స్త్రీలు, విద్యార్థినుల ఉరేగింపు

'అసెంబ్లీని రద్దుచేసి ఎన్నికలను జరపా

"షరతులను ఆమోదిస్తేనే చర్చలు"

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పునరుద్ఘాటన

కడప, ఫిబ్రవరి 13— తాము సూచించిన షరతులకు ఆమోదించేవరకు కేంద్ర నాయకులతో చర్చలకు తాను ఢిల్లీ వెళ్ళబోనని ఆంధ్ర కాంగ్రెసు నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పునరుద్ఘాటించాడు.

ఆయన ప్రకటించిన షరతులు ఇవి: సైన్యం, సి. ఆర్. పి. ఉపసంహరణ, డిటెన్యూల విడుదల, ఎస్. జి. ఓ. లపై కేసుల ఉపసంహరణ, పోలీసు కాల్పులపై న్యాయవిచారణ, మృతుల కుటుంబాలకు నష్టపరిహారం.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేటి ఉదయం ఇక్కడి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆందోళనకారులు శాంతియుత పద్ధతులు అవలంబించాలని విజ్ఞప్తి చేశాడు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి విన్న ఉదయం ఇక్కడి పురపాలకోన్నత పాఠశాల ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు—

రాయలసీమవాసుల ప్రతిపత్తికి భంగం వాటిల్లని విధంగా ఆంధ్ర రాష్ట్రాన్ని సాధిస్తాము. ఎట్టి పరిస్థితిలోనైనా ఆంధ్రరాష్ట్రం రాక తప్పదు. ప్రత్యేక రాష్ట్రంకోసం ఎంతటి త్యాగానికైనా నేను సంసిద్ధుడనే."

ప్రత్యేక రాష్ట్ర రాజధాని గురించి ఆపోహలు, ఉద్యోగాలకు ఏ మాత్రం అవకాశమివ్వకూడదని ఆయన విజ్ఞప్తిచేశాడు.

ఉద్యమాన్ని గురించి చెప్తూ శ్రీసుబ్బారెడ్డి ఇంకా యిలా అన్నారు:

అనేకవర్గాలవారు, మతాలవారు తరతమ భేదం లేకుండా ఉద్యమంలో పాల్గొంటున్నారు. ప్రత్యేకించి విద్యార్థులు, ఎన్. జి. ఓలు ఈ ఉద్యమాన్ని ఉధృతంచేస్తున్నారు. వారి సేవలను ప్రజలు, నాయకులు ఇదివరకే గుర్తించి వున్నారు. ఏనాడు ఆంధ్రులు, తెలంగాణీయులు సమైక్యంగా మనలేమని గ్రహించారో ఆనాటి నుంచి ప్రత్యేక రాష్ట్రోద్యమంలో పాల్గొనడానికి సాహసించారు. నా సహ మంత్రులుకూడా ఈ ఉద్యమంలో పాల్గొనక తప్పలేదు.

దాదాపు 1500 మైళ్ళు ప్రయాణం చేయడం జరిగింది. ఎక్కడ నేను పర్యటన కావించినా రాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రిగా నన్ను అభివర్ణిస్తూ ప్రజలుగౌరవిస్తున్నారు. కాని, నేను ఎట్టిస్వార్థంతోగాని, అధికార వాంఛతో కాని ఈ ఉద్యమానికి నాయకత్వంవహించలేదు."

కేంద్ర నాయకుల మొండివైఖరిగురించి ప్రసంగిస్తూ, ముక్కోటి ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతూ వుంటే కేంద్ర నాయకులు ప్రజల కోర్కెను ఎందుకు మన్నించడం లేదో అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో మారణహోమం జరుగుతుంటే అనేక వందలమంది యువకులు ప్రాణాలు కోల్పోతూ వుంటే ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఎందుకు సంతాప సానుభూతులను ప్రకటించలేదో దురూహ్యమన్నాడు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి, ఆర్థిక సాంఘిక ప్రగతికి, రాష్ట్ర, కేంద్ర విస్తృతకు తాము కృషిచేస్తామని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి స్పష్టంచేశాడు.

ఫిబ్రవరి అయిదవ తేదీనాటికి ఆంధ్ర ప్రాంతంలో మహావిప్లవం ఏర్పడుతుందని తాను అన్నమాట వాస్తవమైనదని, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడానికి తాము ఎంతటి త్యాగమైనా చేయడానికి సంసిద్ధులమని. కాని, 60 వేల సాయుధులైన సైనికులతో నిరాయుధులైన యువకుల పోరాడవలసి వస్తుందన్న విషయాన్ని దృష్టిలో వుంచుకొని అయిదవ తేదీన తాము ప్రకటించినట్లు ఏర్పడుతుందన్న విప్లవాన్ని శాంతికరంగా ఉపసంహరించుకోవడమైనదని ఆయన చెప్పారు.

ఇక్కడ అనేక మంది యువకులు యువతులు తమ రక్తాన్ని చిందిస్తూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఎట్టి త్యాగానికైనా సిద్ధమని ముందుకు వస్తున్నారని. కాని హింసా కాండకు పూనుకోకుండా శాంతియుతంగా ఉద్యమాన్ని నడపాలని, ప్రతి ఒక్కరు సైనికుడు కావాలని ఆయన అన్నారు.

దేశం సుస్థిరమైన నాయకత్వం వుండాలని సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడాలని 90 శాతంప్రజలు ఇందిరా గాంధి నాయకత్వాన్ని మన్నించి కిందటి ఎన్నికలలో వోటుచేశారని ఆయన చెప్పారు.

ఆమె నాయకత్వం కింద సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచడ జరిగిందని ఇంతమంది ఆశలను భంగపరిచదలిస్తే శ్రీమతి గాంధి నాయకత్వానికి ఈ ప్రాంతంలో నామరూపాలు వుండవని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి హెచ్చరించాడు.

ఆంధ్ర ప్రాంతంలో ఉద్యమం ఉన్నత స్థాయి చేజుకున్నదని, అహింసాయుత, శాంతియుత పద్ధతుల ద్వారా ఉద్యమాన్ని కొనసాగించాలని ఆయన ఉద్బోధించాడు. ఆంధ్ర రాష్ట్రావతరణను ఎవరు అవలేరని, మూడున్నర కోట్ల ఆంధ్రుల ఆశయం త్వరలో సిద్ధిస్తుందని ఆయన అన్నారు.

కేంద్ర నాయకులతో సంప్రతింపులు జరపడానికి ఇటీవల ఢిల్లీ వెళ్ళిన కొందరు మాజీ మంత్రులు గురించి ప్రసంగిస్తూ, ఆంధ్ర కాంగ్రెసు కార్యావరణ సంఘాన్ని సంప్రతించి కాని, లేక తమ అదేశంతో కాని ఈ మాజీ మంత్రులు ఢిల్లీ వెళ్ళలేదని, వారు కేవలం వ్యక్తిగత హోదాలో కేంద్ర నాయకులతో సంప్రతింపడానికి ఢిల్లీ వెళ్ళారని శ్రీ సుబ్బారెడ్డి స్పష్టంచేశారు.

తమ మధ్య తమకు విభేదాలు లేవని, కాని, వారి ఢిల్లీ ప్రయాణం ప్రజలలో ఒక విధమైన అపోహను కలిగించడం సహజమని ఆయన అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కాని, రాష్ట్రపతి శ్రీవి. వి. గిరి కాని తమను ఆహ్వానిస్తే, ఆంధ్ర ప్రాంతంలోని సి. ఆర్. పి. బి. ఇతర సైనికదళాలను ఉపసంహరించి, ఇటీవల ఆంధ్రప్రాంతంలో జరిగిన పోలీసు కాల్పుల గురించి న్యాయవిచారణ జరిపించి, నిర్బంధించబడిన నాయకులనువిడుదలచేసి, ఎన్. జి. ఓలపై, వారి నాయకులపై చర్యలను ఉపసంహరించుకోవడమే కాక, తనకు రెండు రోజుల గడువు ఇస్తే శ్రీమతి గాంధి లేదా రాష్ట్రపతి ఆహ్వానాన్ని మన్నించి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అవతరణను గురించి మాత్రమే సంప్రతింపడానికి ఢిల్లీ వెళతామని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి స్పష్టీకరించాడు.

కడపజిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటును వుద్దేశించి ప్రసంగిస్తూ, కేంద్ర రిజర్వు పోలీసు దళాలను, సైనిక దళాలను ఉపయోగించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని. శాంతిభద్రతలను కాపాడవలసిన ఈ దళాలను మామూలు పరిపాలన విషయాలకు వినియోగించడం ద్వారా తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని శ్రీ సుబ్బారెడ్డి ఖండించాడు.

సభకు కడప ఎన్. జి. ఓ. ల సంఘాధ్యక్షుడు శ్రీ కర్రా రామమూర్తి అధ్యక్షత వహించాడు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. రంగారెడ్డి కూడా ప్రసంగించాడు.

సభానంతరం శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి వేసిన పూలమాలను వేలంవేయగా, రు. 2032 లకు గుండా శింగారయ్యనిట్టి కంపెనీవారు, హస్తిమల్‌చౌదరి చెరి 1016 లకు కొన్నారు. ఈ మొత్తాన్ని ఎన్. జి. ఓ. లకు సమర్పించారు.

విజయవాడ డివిజన్‌లో పాక్షికంగా గూడ్స్‌రైళ్ళ రాకపోకల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13— దక్షిణ రైల్వేకు, ఎన్నూర్ పవర్‌హౌస్‌కు బొగ్గును సప్లయిచేయడానికిగాను విజయవాడనుంచి గూడూరుకు నేడు నాలు గూడ్సుబళ్ళు నడపదలచినట్లు రైల్వే బోర్డు వర్గాలు నేడు పేర్కొన్నాయి.

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం వల్ల ఈ సెక్టర్‌లో బారం రోజులపాటు రైళ్ళు ఆపివేసిన తరువాత తిరిగి ప్రారంభమవుతున్నది.

పెరిబోరియల్ ఆర్మీ, రైల్వేశాఖ నివ్వబడిన రైళ్ళు నడపడానికి స్వచ్ఛందంగా బయటకు వచ్చిన సిబ్బంది సహకారంతో నిన్న నాలు గూడ్సు బళ్ళు నడిచాయి.

విజయవాడ, మద్రాసు మధ్య గూడ్సు బళ్ళు పునరుద్ధరణ కొంతవరకు జరిగింది.

విజయవాడ నుంచి బిట్రగుంట, బిట్రగుంట నుంచి విజయవాడ మధ్య రెండు గూడ్సు రైళ్ళు తిరిగాయి.

భాజీపేటనుంచి విజయవాడకు మూడు రైళ్ళు వచ్చాయి.

విజయవాడలోని ముఖ్యమైన క్యాబిన్లను, యార్డులను పెరిబోరియల్ ఆర్మీ నిర్వహిస్తున్నది.

విజయవాడ, బిట్రగుంటలలోగల రైల్వే కాలనీల కావలాలకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మూడు సి. ఆర్. పి. కంపెనీలను కేటాయించింది.

ఓబాలపట్టణం పోర్టు ప్రాంతంలో రైళ్ళు నడుపుతున్న రెండు రోజులలో ఆగిపోయాయి. ఇందువల్ల ఓడలకు ఎరువుల ఎగుమతి, ఎగుమతులకై ఓడలవద్ద ఇనుపఖనిజం దింపడం దెబ్బతిన్నాయి.

ఆంధ్ర ఆందోళన ఫలితంగా వివిధ రైల్వే మండలాలలో 20 వేల వ్యాగన్లు కదిలకుండా వుండిపోయాయి.

రైలుపట్టా తొలగింపు

పశ్చిమ గోదావరి జిల్లాలోని అప్పికట్ల రైల్వేస్టేషన్‌కు చెందిన నాట్ స్క్యాబిన్‌కు ముగ్గురు వ్యక్తులు విప్పుపెట్టడానికి ప్రయత్నించారు. సావల్యపురం-వంతమాగులూరు మధ్య ఒక రైలుపట్టా తొలగించబడినట్టు కనుగొన్నారు.

సికింద్రాబాద్, పెదకూరపాడు నడుమ ఒక బ్రిడ్జిపై స్లీపర్లు విన్న తగులబడిపోవున్నట్టు కనుగొన్నారు.

అనంతపురం జిల్లాలో నల్లచెరువు, కదిరి నడుమ ఆందోళనకారులు నాలుగు ఫిష్ ప్లేట్లను తొలగించారు.

శ్రీకాకుళం జిల్లా పాలవలసలో ఒక రైల్వేగేటు సిగ్నల్ లైట్లకు ఆందోళనకారులు విన్న నష్టం కల్గించారు.

రాజమండ్రిలో విన్న విధేధాజ్ఞలను ఉల్లంఘించినందుకు 30 మందిని కస్టడీలో తీసుకున్నట్టు శ్రీ కరీన్ వెల్లడించాడు.

కరీంనగర్ జిల్లాలో ఆర్. టి. సి. బస్సుకు నష్టం కల్గించినందుకు, వాహనాల రాకపోకలకు అటంకం కల్గించినందుకు 26 మందిని అరెస్టు చేశారు. ఓబాలపట్నంలో కడిచిన ఆదివారంరాత్రి 16 మంది కాంట్రాక్టు అయిల్ రిఫైనరీ ఉద్యోగులను అవహరించినందుకు 18 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.

డ్యూటీలోకి వచ్చే ఉద్యోగులను ఆందోళనకారులు బెదరించినట్టు విజయవాడ, రైలు లూరు, నెల్లూరులనుంచి వార్తలందాయి.

నెల్లూరులో ఆందోళనకారులు స్టేషను నుంచి సిబ్బందిని బలవంతంగా తొలగించి, స్టేషన్ మూసివేయాలని ఉత్తర్వు చేసినట్టు శ్రీ కరీన్ వెల్లడించాడు.

ఖమ్మం, ఎంతకాని మధ్య రైలు మార్గంపై రాళ్ళువుంగా కనుగొనడం జరిగిందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మన్యంకొండ, మహబూబ్‌నగర్ మధ్య కూడా రైలుమార్గంపై నేటి తెల్లవారుజామున రాళ్ళను కనుగొనడం జరిగింది. గస్తీ మనిషి వాటిని తొలగించాడు.

మోటారు వాహనాల పన్ను చెల్లింపు

గడువు పొడిగింపుకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 13— ఆంధ్రప్రదేశ్ లారీ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కేశవరావు, కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కడియాల సాంబశివరావు విడివిడిగా చేసిన ప్రకటనలో ఈ కింది విధంగా తెలియజేస్తున్నారు:

"మోటారు వాహనాల పన్నులను ఫిబ్రవరి 10, 20 తేదీలలోగా చెల్లించాల్సి వుంటుందని రాష్ట్ర గవర్నరు సలహాదారు శ్రీ శరీన్ లోగడ ప్రకటించివున్నారు.

"కాని బ్యాంకులు ఏవీ పనిచేయనందున పన్ను ఎక్కడ చెల్లించవలెనో తెలియక లారీ యజమానులు సతమతమౌతున్నారు. ఆందోళన దృష్ట్యా లారీల వ్యాపారం స్తంభించిపోయింది కనుక పన్ను చెల్లింపు గడువును పొడిగించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం."

21, 22 తేదీలలో సమ్మెకు ఆగ్రో ఇండస్ట్రీస్ ఉద్యోగుల నిర్ణయం

విజయవాడ, ఫిబ్రవరి 13— ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలనికోరుతూ రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్, ఆంధ్రప్రాంతం ఉద్యోగులు ఫిబ్రవరి 21, 22 తేదీలలో సమ్మెచేయడానికి నిర్ణయించినట్టు ఉద్యోగుల సంఘం కన్వీనర్లు శ్రీ ఓ. అదివారాయణ, శ్రీ ఎం. వి. రమణారావు తెలియజేశారు.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఫిబ్రవరి 12 వ తేదీన అనెంబ్లీలో మాట్లాడుతూ, తమ రాష్ట్రంలో ఉద్యోగుల్ని పరిధరలో మరికొంత కోత అవసరం కాగలదని సూచించినట్టు మద్రాసు వార్త.

ఈడుపుగల్లు, ఫిబ్రవరి 14— కృష్ణా జిల్లా ఈడుపుగల్లు గ్రామంలో మొన్న పనివారలేని శ్రీలు, పురుషులు దాదాపు 400మంది సామూహిక నిరాహారం దీక్షలో పాల్గొన్నారు.

విజయవాడ తోళ్ళ వ్యాపారస్థుల సంఘంవారు మంగళవారంనాడు జరిపిన ఊరేగింపు

రాష్ట్ర గవర్నర్‌తో శ్రీ రామచంద్రారెడ్డి చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 13— తెలంగాణా కాంగ్రెసు నాయకుడు, మాజీ మంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి నేడు రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్‌ని కలుసుకొని రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించి, శాంతి భద్రతల పరిస్థితి గురించి వివరించాడు.

ఆయన గవర్నర్‌తో దాదాపు గంటసేపు చర్చించారు. పరిస్థితి నానాటికి అధ్వాన్నమౌతున్నదని గవర్నర్‌కు ఆయన చెప్పినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రంలో ఎరిసీపై గురించి కేంద్రానికి తెలియజేయాలని ఆయన దేశాయ్‌ని కోరాడు.

ఆ తర్వాత ఆయన గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్‌ను కూడా కలుసుకున్నాడు.

"ఇది అభివృద్ధి నిరోధకుల ఉద్యమం"

రాష్ట్ర విభజన గురించి నల్గొండ జిల్లా కాంగ్రెస్ మహాసభ తీర్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 14— రాష్ట్ర సమగ్రతను కాపాడాలని, విభజనోద్యమం ప్రజల ఉద్యమంకాదని, అది "అభివృద్ధి నిరోధకుల ఉద్యమమే" నల్గొండజిల్లా కాంగ్రెసు సమైక్యతావాదుల మహాసభ ఒక తీర్మానంలో పేర్కొన్నది.

మహాసభ మొన్న యాదగిరిలో జరిగినది. మహాసభకు మాజీ మంత్రి శ్రీ హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు.

మహాసభలో జిల్లాకు చెందిన అనుగుణ శాసనసభ్యులు పాల్గొన్నారని తెలిసింది. ఏడు తాలూకాలకు చెందిన సుమారు 250 మంది కార్యకర్తలు, 100 మంది సర్పంచులు, సభలో పాల్గొన్నారు. వీరు కాక మాజీ మంత్రి శ్రీ వానుదేవరావు, కాంగ్రెస్ శాసన సభ పక్షం కార్యదర్శి శ్రీ తులసీదాస్ కూడా హాజరైనారు.

ఆంధ్రప్రాంతంలో ప్రస్తుత ఉద్యమంలో హింసాకాండకు పాల్పడుతున్నవారు ప్రజాస్వామ్య ఎత్తులు అనుసరించాలని మహాసభ కోరింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంలో పూర్తి విశ్వాసం ప్రకటిస్తూమహాసభ మరొక తీర్మానం ఆమోదించింది.

కాంగ్రెస్ ప్రభుత్వపు అభ్యుదయకర విధానాలు అమలుజరపడానికి, దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులను ఎదుర్కొనడానికి తాము సంసిద్ధంగావున్నట్టు ఈ తీర్మానంలో పేర్కొన్నారు

బారువలో పోలీసుల అత్యాచారాలు

ప్రజాపరిషత్తు నాయకుని విమర్శ

బారువ, ఫిబ్రవరి 14— ఈ నెల 11 వ తేదీన బారువలో జరిగిన పోలీసు కాల్పులపై ప్రత్యేక విచారణ జరిపిన అనంతరం ఆంధ్ర ప్రజాపరిషత్తు సింహపేట తాలూకా ఉపాధ్యక్షులు శ్రీ వి. రామమూర్తినాయుడు ఈ క్రింది ప్రకటన చేశారు.

"బారువలో విద్యార్థులు, ఫ్రెండ్స్ యూనియన్ పక్షాలు ప్రశాంతంగా ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని నిర్వహిస్తున్నారు. సమైక్యతావాదుల విజ్ఞప్తిపై ఎలాగడి ఎస్. పి. ప్రజలను భయభ్రాంతులను చేసేందుకు మధ్యవర్తిగా పోలీసులను బారువ తీసుకు వచ్చారు. వారిని ఉపసంహరించవలసిందిగా స్థానికసంయుక్త కార్యాచరణ సమితికోరింది.

ఈ విజ్ఞప్తిని అధికారులు మన్నించక పోవడంవల్ల పోలీసులను సంఘ బహిష్కరణ చేయవలసిందిగా సమితి పిలుపు ఇచ్చింది.

ఈ కారణంగా పోలీసులు ఒక దుకాణాన్ని లూటీ చేయగా ప్రజలు అభ్యంతరం తెలిపారు. అపుడు వారు విచక్షణారహితంగా లాఠీచార్జి జరిపారు. ఇళ్ళలోనుంచి స్త్రీలు, పిల్లలను కూడా బయటకు పిలిచి కొట్టారు. సభ్యాగ్రహ శిబిరాన్ని కూడా ధ్వంసంచేశారు. అంతటితో తృప్తిచెందక హెచ్చరిక చేయకుండానే కాల్పులు జరిపారు.

శ్రీ కె. సంగమేశ్వరరావు ఇంటిలో బొరబడి రు. 2 100లు విలువైన వెండి, బంగారు వస్తువులు, డబ్బుదోచుకున్నారు. పోలీసులు శ్రీయుతులు వి. సత్యనారాయణ, టి. మోహన్‌రావు, ఎం. వైకుంఠరావు, వై. సూర్యనారాయణ, ఎం. లక్ష్మణమూర్తి ఇళ్ళలో కూడా దొరబడ్డారు. వైఇళ్ళలో బలవులు పగులగొట్టి ప్రవేశించి రు. 900ల విలువైన కొత్త చీరలు, ఇతర వెండి, బంగారు వస్తువులు దోచుకున్నారు.

ఈ విషయమై కలెక్టరుకు వ్రాతపూర్వకంగా ఆరోపణ పంపడం జరిగింది. రోడ్డుపై వెడుతున్న ఉపాధ్యాయులు శ్రీ ఎ. సూర్యనారాయణ, శ్రీ ఎ. పాణిగ్రహీలను కూడా పోలీసులు అమానుషంగా కొట్టారు. అన్యాయంగా 30 మంది అమాయకులను అరెస్టు చేశారు.

బారువ పోలీసు స్టేషన్‌లో శ్రీ వి. అప్పారావు అనే బాలుని విపరీతంగా హింసించారు. అబాలుని అమాయకత్వం ఇంతవరకు తెలియలేదు.

పోలీసులు అరాచకంగా ప్రవర్తిస్తున్నారు. వీరి చర్యలపై న్యాయవిచారణ జరపాలి."

రాష్ట్రంలోని అన్ని సిమెంటు ఫ్యాక్టరీలలో 'లే ఆఫ్'

విద్యుచ్ఛక్తి కొరతవల్ల తప్పని పరిస్థితి

విజయవాడ, ఫిబ్రవరి 14— విద్యుచ్ఛక్తి కొరత మూలంగా రాష్ట్రంలోని మొత్తం సిమెంటు పరిశ్రమలఉత్పత్తి ఆగిపోయింది. రాష్ట్రం మొత్తంమీద రోజుకు అనువేల టన్నులు సిమెంటు ఉత్పత్తి చేస్తున్న అన్ని ఫ్యాక్టరీలు మూసివేశారు. పరిస్థితి వేల మంది కార్మికులకు "లే ఆఫ్" ప్రకటించడం తప్పనిసరి అయింది. సిమెంటు పరిశ్రమ మూత పడినందువల్ల పరోక్షంగా వేలాది మంది ఇబ్బందులకులోనవుతున్నారు.

రోజుకు 13 లక్షల రూపాయల ఉత్పత్తి నష్టం జరుగుతోంది.

ఈ సిమెంటు ఫ్యాక్టరీలకు, గతంలో అవి వాడుకుంటున్న విద్యుచ్ఛక్తిలో 70 శాతం ఇవ్వడం తేటాయింది. కాని, గత మూడు వారాలుగా లైట్లకోసం మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నారు. పెక్కు సార్లు ఫ్యాక్టరీలకు విద్యుచ్ఛక్తి పూర్తిగా తీసివేసినట్టుకూడా తెలుస్తున్నది.

ప్రస్తుతం విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 240 మెగావాట్లని తెలుస్తున్నది. దీనికితోడు పైమూడు, ఒరిస్సా ప్రభుత్వాలు కొంత విద్యుత్ సరఫరాచేస్తున్నాయి. ప్రతి రోజు పరిస్థితి మెరుగౌతున్నట్టు ప్రభుత్వం ప్రకటిస్తున్నది. మరి కనీసం 50శాతం విద్యుచ్ఛక్తి అయినా ఈ ఫ్యాక్టరీలకు ఎందుకు ఇవ్వడం లేదో అర్థంకావడం లేదు.

సిమెంటు కొరత మూలంగా బ్లాక్ మార్కెటింగ్ ఎక్కువైంది. కర్రీ సిమెంటు కూడా అమ్ముతున్నట్టు వార్తలు అందుతున్నాయి. 12 రూపాయలు ఖరీదు చేసే సిమెంటు బస్తా 18 రూపాయలకు అమ్ముతున్నట్టు తెలుస్తున్నది.

ఈ విషయంలో ఫ్యాక్టరీలు చేయగలిగిందేమీ లేదు. ఈ పరిశ్రమకు తగినంత విద్యుత్ సరఫరా చేయడానికి ప్రభుత్వమే అవసరమైన చర్యలు తీసుకోవాలి.

వరంగల్లు మెడికల్ కాలేజీలోని ఆంధ్ర విద్యార్థులకు విజ్ఞప్తి

గుడివాడ, ఫిబ్రవరి 14— రిజిస్ట్రార్ ఇంజనీర్ శ్రీ హెచ్. ఆర్. ఈయోబ్‌రావు వరంగల్లు మెడికల్ కాలేజీలోని ఆంధ్ర విద్యార్థులనుద్దేశించి ఈ క్రింది ప్రకటన చేశారు.

"వరంగల్లులో ఆంధ్ర వైద్యవిద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి నేనూ, విద్యార్థుల తలిదండ్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీయుతులు శ్రీపతి రామమూర్తి, బి. హన్మాల చౌదరి, వి. రామయ్య మరికొంతమంది విద్యార్థులు కలసి ఈనెల 11 వ తేదీన గవర్నరు సలహాదారుడు శ్రీ హెచ్. సి. శరీన్‌కు విజ్ఞప్తిపత్రం సమర్పించాము.

వరంగల్లు వైద్యకళాశాల అవరణలో పరిస్థితుల గురించి జిలా కలెక్టరునుంచి సమాచారం అందిన తర్వాత ఆ మరుసటిరోజు తగిన చర్యలు తీసుకోగలనని శ్రీ శరీన్ హామీ ఇచ్చారు.

12 వ తేదీన నేను, గవర్నరు సలహాదారుడు శ్రీ వి. కె. రావు వరంగల్లు జిల్లా కలెక్టరు, వైద్యశాఖ డైరెక్టరు, వరంగల్లు వైద్య కళాశాల ప్రిన్సిపాల్, గాంధి ఆసుపత్రి సూపరింటెండెంటు వైద్యశాఖ కార్యదర్శితో చర్చలు జరిపాము. ఆంధ్ర విద్యార్థులు ప్రశాంతంగా చదువులు కొనసాగించడానికి తగిన సహాయం చేయడానికికొందరు తెలంగాణా విద్యార్థులు ముందుకు వస్తున్నట్టు వారు తెలిపారు.

కళాశాల అవరణలోను, బయట కూడా తగిన భద్రతా చర్యలు తీసుకోగలమని అధికారులు, కాలేజి ప్రిన్సిపాల్ హామీఇచ్చారు. ఈ విషయం పత్రికలు, రేడియో ద్వారా తెలియజేయవలసిందిగా శ్రీ శరీన్‌ను కోరగా, అందుకు ఆయన అంగీకరించారు. మీరంతా ఈ విషయం పత్రికలలో కాని, రేడియో ద్వారాకాని తెలుసుకునే వుంటారు.

కనుక ఈ ప్రకటన చూసిన వెంటనే వరంగల్లు వైద్య కళాశాలలో చదువుకొంటున్న ఆంధ్ర విద్యార్థులు ఈ నెల 17 వ తేదీ సాయంత్రం నాలుగు గంటల కల్లా విజయవాడలో ఎ మెడికల్ అసోసియేషన్ హాల్‌కు చేరుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ విద్యార్థులు 18 వ తేదీ విజయవాడ నుంచి వరంగల్లు బయలుదేరుతారు."

విజయవాడలో ఆంధ్ర ప్రజాదాహిని మహిళా శాఖ

విజయవాడ ఫిబ్రవరి 14— ఆంధ్ర ప్రజాదాహిని రెండవశాఖ అధ్యక్షుడు శ్రీ ఎల్. జి ఎ కృష్ణారావు అధ్యక్షతలో ప్రజాదాహిని మహిళా విభాగం లక్ష్మీనగర్‌లో ఏర్పడింది దీనికి కన్వీనర్ శ్రీమతి ముళ్ళపూడి కామేశ్వరమ్మ.

విజయవాడలో కాల్‌గ్యాస్ కొరత

విజయవాడ, ఫిబ్రవరి 14— నిరవధిక సమ్మె ఫలితంగా కాల్టెక్స్ రిఫైనరీ నుంచి లారీలు కాల్‌గ్యాస్ నిలింపకల్లను తీసుకొనిరావడం నిలిచిపోయింది. పరిస్థితి మార్చు చెందే వరకు గ్యాస్ నిలింపకల్లను నివియోగదారులకు అందచేయలేమని విజయవాడ గ్యాస్ కంపెనీ ఏజంటు శ్రీ ఎం. వి. ఎస్. చౌదరి తెలియచేశారు.

శ్రీకాళహస్తిలో టైలర్ల ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 14— శ్రీకాళహస్తి తాలూకా టైలర్ల సంఘ సభ్యులు వారి వద్ద పనిచేసే ఉద్యోగులు, దర్జీపనిలో శిక్షణ పొందేవారు సుమారు 500 మంది ఇటీవల ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని నినాదాలుచేస్తూ ఇక్కడ ఊరేగింపు జరిపారు.

సంయుక్త కార్యాచరణ సమితి అధ్వర్యాన కొనసాగిన ఈ ఊరేగింపు ప్రదర్శనలో పాల్గొన్న ప్రదర్శకులు నినాదాలు వ్రాసిన ప్లేకార్డులు, బ్యానర్లతో పురవీధులలో ఊరేగారు.

ఊరేగింపు అనంతరం ఇక్కడ వీరకాని చౌకలో జరిగిన బహిరంగ సభలో శ్రీ ఎం. రమణయ్య ఆంధ్ర ప్రాంతంలో కొనసాగుతున్న ప్రత్యేక రాష్ట్రోద్యమం గురించి వివరించారు. శ్రీ ఆర్. బి. సత్యలయ్య వందన సమర్పణచేశారు.

ఉద్యమకారులకు తిరిగి రాష్ట్రపతి విజ్ఞప్తి

పార్లమెంటు సంయుక్త సమావేశంలో ప్రస్తావన సంభవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14— రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి వచ్చే వారం పార్లమెంటు సంయుక్త సమావేశంలో హింసాకాండలు మాని, ఆంధ్ర పంజాబ్‌లకి సంతృప్తికర పరిష్కారం కనుగొనేందుకు వాతావరణం సృష్టించవలసిందిగా మరొకసారి ఆంధ్రోద్యమకారులకు విజ్ఞప్తిచేయవచ్చునని తెలుస్తున్నది.

కేంద్ర మంత్రిమండలి నిన్న సమావేశమైనపుడు రాష్ట్రపతి చేయనున్న ప్రసంగపాఠం సిద్ధమైనట్టు తెలిసింది.

ఈ సమావేశం సుమారు మూడున్నర గంటలసేపు జరిగింది.

రాష్ట్రపతి ప్రసంగంలో దేశ ఆర్థిక పరిస్థితి గురించి, పెరుగుతున్న ధరలవల్ల ఏర్పడినపరిస్థితిని అదుపుచేయడంలో ప్రభుత్వం విశ్వాసాన్ని ఉగ్గడిస్తూ ప్రస్తావన వుండగలదని భావిస్తున్నారు.

బడ్జెట్ సమావేశంలో ఉభయ సభల కార్యక్రమాన్ని ఇది సూచించవచ్చు అంతర్జాతీయ పరిస్థితి గురించి. ముఖ్యంగా వియత్నాంలో శాంతి ఒప్పందం గురించి ప్రస్తావించవచ్చు

రాష్ట్రపతి ప్రసంగంపై లోకసభలో చర్చకు ఫిబ్రవరి 21, 22, 23, 26 తేదీలు నిర్ణయించబడ్డాయి.

రైల్వే బడ్జెట్ 20వ తేదీన, జనరల్ బడ్జెట్ ఫిబ్రవరి 28న ప్రవేశపెడతారు.

ఆంధ్ర పరిస్థితితోపాటు, ధరల పెరుగుదల, కొన్ని రాష్ట్రాలలో తీవ్ర ఆకలి పరిస్థితుల గురించి పే కమిషన్ విచేదిక సమర్పణలో జాప్యం మున్నగు పెక్కు సమస్యలను ప్రతిపక్షాలు ప్రస్తావించనున్నాయి.

చుందర్లపాడు పౌరుల వితరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నందిగామ, ఫిబ్రవరి 14— కృష్ణాజిల్లా చందర్లపాడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు పూర్ణచంద్రరావు, మహిళా మండలివారు శ్రీమతి గదుపూడి అన్నపూర్ణమ్మ, శ్రీమతి యార్లగడ్డబోయాకుమారి మొదలైనవారు కలిసి 80 బస్తాల ధాన్యాన్ని ప్రోగుచేసి ఎల్. జి. జి. ఓలకు, నాలుగవ తరగతి ఉద్యోగులకు పంచిపెట్టారు.

కర్నూలులో సామూహిక నిరాహారదీక్షల నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు. ఫిబ్రవరి 14 — కర్నూలు మోటారు కార్మికులు నిన్న ఇక్కడ సామూహిక నిరాహారదీక్షలు ప్రారంభించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం నిరాహార దీక్షలు కొనసాగించవలసిందని రాష్ట్ర ఆర్. టి సి కార్మికులకు కూడా వారు విజ్ఞప్తిచేశారు.

ఈ దీక్షలలో శ్రీయుతులు సి. పుల్లయ్య, హుక్కోటిరావు, జె నాగేశ్వరరావు, నాగిరెడ్డి నాగేశ్వరనాయుడు, దాస్కర్, నాగరాజారావు, శ్రీనివాసరావు, కృష్ణ, నాగరాజారావు, మధుసూదనరావు, కృష్ణారావు, ఆనందరావు, రవిశంకర్, శ్రీనివాసగోపాల్, ఇస్మాయిల్ ఇబ్రహీం, సుభా, వయ్యిద్ వరీఫ్ అల్లా ఖక్షి, మహ్మద్ ఖాన్, నరేంద్రుడు, శ్రీనివాసులు, వెంకట్రామిరెడ్డి హరిరావు, నాగభూషణం, విశ్వనాథం, జగన్నాథం, సుబ్బారావు, శ్రీనివాసరెడ్డి, బషీర్ అహ్మద్, మల్లికార్జునుడు, నాగరాజు, రామేశ్వరిదాసు తదితరులతో సహా సుమారు వందమంది ఉద్యమకారులు పాల్గొన్నారు.

గవర్నమెంటు కాలేజి టీచర్ల సంఘం ఆంధ్ర శాఖ అధ్యక్షురాలి విజ్ఞప్తి

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి గవర్నమెంటు కాలేజి టీచర్స్ అసోసియేషన్ ఆంధ్ర శాఖ అధ్యక్షురాలు కుమారి కోకా జానకి ఇటీవల వ్రాసిన ఒక లేఖలో, ఆంధ్ర ప్రాంతంలో కొనసాగుతున్న ప్రత్యేక రాష్ట్రోద్యమం దృష్ట్యా, పరిపాలనా యంత్రాంగం పూర్తిగా స్తంభించిపోయింది. రైళ్లు, బస్సులు రాకపోకలు, పోస్టల్ కమ్యూనికేషన్లు నిలిచిపోయాయని ట్యాంకులు ఎవిచేయడంలేదని, విద్యాసంస్థలను మూసివేశారని, పిడుదోగం బాగా పెరిగిపోయిందని, ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, సామాన్యుల జీవనపరిస్థితులు దుర్భరంగా వున్నాయని తెలియచేశారు.

ఆంధ్ర ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు పరిష్కరించడానికి, ఆంధ్రప్రాంతంలోని కళాశాలలను పునః ప్రారంభించడానికి సత్వర చర్యలు తీసుకోవలసిందని ప్రధాని శ్రీమతి గాంధికి కుమారి జానకి విజ్ఞప్తి చేశారు.

గవర్నమెంటు కాలేజి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కుమారి కోకా జానకి

నిన్న చేసిన ఒక ప్రకటనలో ఇక్కడి కళాశాలలను 18 వ తేదీ వరకు మూసివేసిన కారణాన సంఘ సభ్యులు సమ్మెలో పాల్గొనడం లేదని తెలియచేశారు.

కర్నూలు జిల్లా పరిషత్ సభ్యురాలి విజ్ఞప్తి

కర్నూలు జిల్లా పరిషత్ సభ్యురాలు శ్రీమతి పి. వసుంధరాదేవి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి వ్రాసిన ఒక లేఖలో ఆంధ్ర ప్రాంతంలో కొనసాగుతున్న ప్రత్యేక రాష్ట్రోద్యమానికి సంఘీభావం ప్రకటించిన పూర్తి సమాచారాన్ని స్వయంగా తెలుసుకొని, ఆంధ్ర ప్రజల ప్రయోజనాలకు భంగం కలుగనిరీతిలో సమస్యను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

కర్నూలు మెడికల్ కాలేజి అధ్యాపకులు నిర్ణయం

కర్నూలు మెడికల్ కాలేజి అసిస్టెంట్ లెక్చరరు డిమాన్స్ట్రేటర్లు నిన్నటి నుంచి సమ్మెలో పాల్గొంటున్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అయ్యేవరకు సమ్మె కొనసాగించడానికి వారు నిర్ణయంతీసుకున్నారు.

తహసీల్దార్ల సమ్మె

కర్నూలు జిల్లాలో కర్నూలు, ప్రొద్దుటూరు, పత్తికొండ, ఆదోని, నందికొట్కూరు, ఆళ్ళగడ్డ, కోయిలకుంట్ల ప్రాంతాలలోని మొత్తం ఏడు తహసీల్దారు స్థానాల నుంచి సదరు తహసీల్దారులు నిన్నటినుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నట్టు జిల్లా గజెటెడ్ ఆఫీసర్ల సంఘానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

కర్నూలులో సామూహిక నిరాహార దీక్షలు

కర్నూలు పట్టణ కార్యాచరణ సమితి జేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని స్థానిక మోటారు కార్మిక సంఘం సభ్యులు మరాటి (బుధవార్స్) అసోసియేషన్ సుమారు 50 మంది ఉపాధ్యాయులుతోసహా హైమతి మ్యూలు ఏ ద్యాధరలు నిన్న కొండారెడ్డి బురుజు నమీపాన కొనసాగిన సామూహిక నిరాహారదీక్షలో పాల్గొన్నారు. నిన్నటి సామూహిక నిరాహార దీక్షలలో పాల్గొన్న ప్రముఖులలో శ్రీ మహంకాళి భ్రామ్రపోరు కంపెనీ మేనేజర్ శ్రీ ఎస్. కృష్ణనాయక్, జిల్లా మోటారు కార్మికుల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ బి. వసంతరెడ్డి, శ్రీయుతులు సి. ఎం. నారాయణ, పార్థసారథి, దాండ్ బాషాపయిద్, నంజప్ప, ఏసప్ప, గిద్దయ్య, డీమిసింగ్ బాలాజీసింగ్, రామకృష్ణ, కె. ఎం. శంకయ్య, ఎల్లప్పరావు, సుందరం, వీరభద్రప్ప, తిమ్మప్ప, అమీద్ మియా సుబ్బారాయుడు, బి. మల్లిభాస్కరశేఖర్, జి. హుక్కోటిరావు, (న్యాయవాది శ్రీ త్యయాదుడు) జి ప్రదీప్, జి. రవీంద్ర, కుమారి శోభారాణి, వాణి శ్రీనారాయణవర్మ, వసంతరెడ్డి మరి 82 మంది బాలికలు పాల్గొన్నారు.

కర్నూలు మునిసిపల్ టీచర్లు సి. మాణిక్యమ్మ, ఆర్. సూర్యావతమ్మ ఆరోగ్యమేరీ శాంతమ్మ, సుదర్శనమ్మ, ఆశీర్వదమ్మలతో పాటు అరేమరాటి అసోసియేషన్ సభ్యులు శ్రీయుతులు ఎస్.ఎల్.జిరావు, షేక్ అహ్మద్, డి. నాగేశ్వరావు, ఖాదరీబాషా, బాజాహుసేన్, ఉస్మాన్ సాహెబ్, చిన్న, ఖాజాహుసేన్, మహ్మద్ షరీఫ్, తోలోజీరావు, శంకరరావు తదితరులు కూడా దీక్షలో పాల్గొన్నారు.

సామూహిక దీక్షలు ప్రారంభం కావడానికి ముందు స్థానిక ఎస్. జి. ఓ ల హోంవద్ద నుంచి ప్రారంభమైన పెద్ద ఊరేగింపులో పాల్గొన్న ప్రదర్శకులు జై ఆంధ్ర నినాదాలు చేశారు. ఈ ఊరేగింపు స్టేట్ బ్యాంకి, అప్‌విహార్ మీదుగా కొండారెడ్డి బురుజువరకు కొనసాగింది. ఊరేగింపు ప్రదర్శకులు పి ఆర్. పి కి, సమ్మెలో పాల్గొనని గెజిటెడ్ ఆఫీసర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పట్టణ కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ కె వి. దలపతిరావు నిన్న ఉదయం ఇక్కడ బస్‌స్టాండ్ వద్ద జై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు.

కర్నూలులో మాంసం మార్కెట్టు మూసివేత

నిన్న ఇక్కడి కొండారెడ్డి బురుజు సమీపాన కొనసాగిన సామూహిక నిరాహారదీక్షలో కటికవాడు (మాంసం) వర్తకులు పాల్గొన్న కారణాన మాంసం దుకాణాల మార్కెట్టును మూసివేశారు. స్థానికమోటారు బస్సు కార్మికులు కూడా దీక్షలో పాల్గొన్నారు.

కలెక్టర్ పి. ఎ. ఘెరావ్

కర్నూలు జిల్లాకలెక్టరు వి ఎస్ స్థానిక మహిళా కాంగ్రెస్ నాయకురాండ్రు నిన్న ఘెరావ్ చేసి, సమ్మెలో పాల్గొనవలసిందని ఆయనకు సవ్రచెప్పారు.

సంధ్యాల టీచర్ల నిర్ణయం

సంధ్యాల. ఫిబ్రవరి 14—సంధ్యాల తాలూకాలో వి ఉపాధ్యాయులు ఈ నెల 20వ తేదీ నుంచి సమ్మె చేయడానికి ఇక్కడ జరిగిన తాలూకా టీచర్ల సమావేశంలో నిర్ణయించారు. సమావేశానికి శ్రీ కె. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ నెల 20వ తేదీ నుంచి నిరవధిక సమ్మె సాగించడానికి సమావేశ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నటికప్పుడు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించి వాటిలో పని చేసే ఉపాధ్యాయులకు సమ్మెలో పాల్గొనే అవకాశం లేకుండా చేస్తున్నందుకు సమావేశ సభ్యులు నిరసన ప్రకటిస్తూ ఒక తీర్మానం చేశారు. శ్రీ వి. కృష్ణయ్య వందన సమర్పణ చేశారు.

సంధ్యాలలోని అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, పైవేటు బ్యాంకులు రోజు విడచి రోజులలో మాత్రం పనిచేస్తున్నాయి. స్థానిక ఆంధ్రోద్యమకారులు ఆ కార్యాలయాలకు వెళ్ళి వాటి అధికారులకు పైవిధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సలహా యిచ్చారు.

వరంగల్‌లో డీసెల్ ఆయిల్ కొరత

పెక్కు బస్సుల నిలిపివేత

వరంగల్. ఫిబ్రవరి 14— డీసెల్ ఆయిల్ కొరత మూలంగా మొన్నటినుంచి ఆర్. టి. సి. బస్సులు 40 శాతం, మిగతా ప్రయివేట్ బస్సులు కదిలిపోయాయి.

ఆంధ్రోద్యమం ఫలితంగా ఆయిల్ వ్యాగన్‌లు విశాఖపట్నం, మద్రాసుల నుంచి రావడం లేదు. ఫలితంగా డీసెల్ ఆయిల్ కొరత ఏర్పడింది. పట్టణంలో ఒక్క పెట్రోల్ బంక్‌లో కూడా ఆయిల్ నిల్వ లేదు.

డిపోలో వున్న ప్రస్తుతపు నిల్వలు మరి ఏడురోజులకంటే ఎక్కువ రావని ఆర్. టి. సి. డిపో మేనేజరు శ్రీ సుదర్శనం ప్రకటించారు.

పట్టణంలో కిరోసిన్ కూడా దొరకడం లేదు.

తెలంగాణాలో కోర్టుల బహిష్కరణ

న్యాయవాదుల కార్యాచరణ సంఘం నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 - తెలంగాణా లాయర్ల కార్యాచరణసంఘం నిన్న ఇక్కడ అసాధారణ సమావేశం జరిపి, ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు కోర్టులు బహిష్కరించాలని నిర్ణయించింది.

కోర్టుల బహిష్కరణకు సహకరించి, అమలుజరపాలని సమావేశం మొత్తం తెలంగాణా ప్రాంతం బార్ అసోసియేషన్‌లకు విజ్ఞప్తిచేసింది.

శ్రీ జి.వి. రత్తయ్య ప్రకటన

గుంటూరు, ఫిబ్రవరి 14 — శాసన సభ్యుడు శ్రీ జి.వి. రత్తయ్య ఒక ప్రకటన చేస్తూ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య గౌరవార్థం మద్రాసులో జరిగిన ఒక విందులో తాను పాల్గొన్నట్టు వెలువడిన వార్త నిరాధారమని తెలియజేశారు.

"పొగాకు ధరలను గురించి, కొనుగోలును గురించి రవ్వన్ ప్రతికిదిమట్టంతో డాట్లాడానికి పొగాకు వ్యాపార బృందంలో ఎట్టుడుగా నేను మద్రాసు వెళ్ళాను. శ్రీ రఘురామయ్య మద్రాసు నిమానాశ్రయంలో దిగబోతున్నారని తెలిసి పార్లమెంటులోశ్వరలో రావున్న పొగాకుబోర్డుకు సంబంధించిన బిలును గురించి, ఎగుమతి సుంకాలను రద్దుచేయువలెనన్న కోర్కెను గురించి ఆయనతో మాట్లాడాలని ఆ బృందం భావించింది. అయితే, బృందం వారు ఆయనను కలుసుకోలేదు. అందువల్ల నేను శ్రీ రఘురామయ్యను కలుసుకోన్నాననడం అసత్యం. నేను ప్రత్యేక కాంగ్రోద్యమంలో పాల్గొంటున్నాను. ప్రజా వీషాన్ని గౌరవిస్తున్నాను. విందులు, విన్నాలలో నాకు ఆసక్తి లేదు" అనికూడా శ్రీ రత్తయ్య తెలియజేశారు.

బొంబాయి — మిరాజ్, బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌లకు అదనపు బోగీలు

బొంబాయి, ఫిబ్రవరి 14— వివరీతంగా వున్న ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి 307, 308 బొంబాయి—మిరాజ్ ఎక్స్‌ప్రెస్‌లోను, 204, 203 మిరాజ్ — బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు ఎస్టక్లాస్, థర్డ్‌క్లాస్ బోగీలను అదనంగా తగిలించినట్టు సెంట్రల్ రైల్వే నిన్న ప్రకటించింది.

నెల్లూరు నాల్గవ టౌన్ పోలీస్ సిబ్బంది ఘెరావ్

ఆంధ్రోద్యమాన్ని బలపరచాలని ఒత్తిడి చేస్తున్న పలువురు ప్రదర్శకుల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 14— నిన్న శ్రీయుతులు వింకటశేషయ్య, దేవత వెంకటనేషయ్య, గంపల రఘురామయ్య, గొల్లి చంద్రశేఖరం, రంగయ్యనాయుడు, జానకి రామిరెడ్డి, ఎమ్. లక్ష్మణసింగ్, ఎల్. దాలాటి సింగ్, అంజాపూరు దశరథరామయ్య, కె. నాగరాజు, కె. గోపాల్, కె. భక్తవత్సలం ప్రభృతులు ఆంధ్ర పోలీసులు ఉద్యమంలో చేరాలని కోరుతూ నాల్గవ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఘెరావ్ చేశారు.

వీరిని పోలీసులు అరెస్టుచేసి మేజిస్ట్రేట్ ముందుహాజరుపరిచారు. ఏడు రోజులు జైలు శిక్ష విధించారు.

సింహపురి కళాకారక సమాఖ్య ఆధ్వర్యాన నిన్న శ్రీయుతులు టి. కృష్ణమూర్తి భాగవతార్, గ్రంథి రామన్న గుప్త, ఎస్. పుల్లయ్య శర్మ, రేబాల రమణ, జె. జానకిరామ్, ఎస్. ఎస్. ప్రసాద్, ఎ. పరందామరెడ్డి ప్రభృతులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

వీరి రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద రాత్రిపూట హరికథా కాలక్షేపం చేస్తున్నారు. వేలాది స్త్రీ పురుషులు హాజరై కథాగానం వింటున్నారు.

ఆత్మకూరులో

ఆత్మకూరులో రిజర్వ్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ పి. ఎ. సుబ్బయ్య నాయుడు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీ బి. వి. సుబ్బయ్య, భూమి సంస్థ బ్యాంకి ఉపాధ్యక్షులు శ్రీ చెంచయ్య రిలే నిరాహారదీక్షలో పాల్గొంటున్నారు.

నెల్లూరు మూతపేట యువ సంఘం రిలే నిరాహార దీక్షలలో శ్రీమతి పి. వి. కమల, ఎమ్. లక్ష్మి, శ్యామ్ పాల్గొన్నారు.

పాలప్రాజెక్టు ఉద్యోగుల సమ్మె

పాంప్రాజెక్టు పశువోద్యోగుల సమ్మె పలితంగా ఇక్కడి ప్రభుత్వ పాల ప్రాజెక్టు మూతపడింది.

దానివల్ల గ్రామాలలోని పలువురు పెక్కు ఇబ్బందులకు లోనవుతున్నారు. నెల్లూరు చుట్టుప్రక్కల గ్రామాలనుంచి ప్రతిరోజు ప్రాజెక్టువారు అయిదువేల లీటర్ల పాలు కొనుగోలు చేస్తారు.

144 వ సెక్షన్ పొడిగింపు

144 వ సెక్షన్ క్రింద శివారు ప్రాంతాలైన బాలాజీనగర్, వెంకటరామపురం, వేదాయపాలెంలో సహా నెల్లూరు పట్టణంలో ఒకేవాజ్ఞలను ఈ నెల 20 వ తేదీ వరకు పొడిగించారు.



విజయవాడ ఎస్.బి.ఎస్ ఆర్. గరల్స్ హైస్కూలు విద్యార్థినులు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ జరిపిన ఊరేగింపు

రాజమండ్రి పట్టణంలో కాగడాల ఊరేగింపు

స్థానిక కలప వర్తకులచే నిర్వహణ: కొందరి అరెస్టు: మేజిస్ట్రేట్‌చే విడుదల

జై ఆంధ్ర సమితి, ఆంధ్రసేన నాయకుల నిర్బంధం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

రాజమండ్రి, ఫిబ్రవరి 14— ఆంధ్రోద్యమం సందర్భంగా స్థానికంగా ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న రాజమండ్రి కలప వర్తకులు ప్రత్యేకాంధ్ర కోరుతూ పదవ తేదీ రాత్రి ఇంతకుముందు కనివిని ఎరుగని పద్ధతిలో భారీఎత్తున పెద్ద కాగడాల ఊరేగింపు జరిపారు.

ఫలితంగా ఊరేగింపులో కాగడాలు తీసుకుపోరాదని తాలూకా మేజిస్ట్రేట్ విధించిన ఆజ్ఞను ఉల్లంఘించినందుకు కలప వర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ మేడిపాటి సత్యనారాయణతోసహా 19 మందిని అరెస్టు చేసి, సెక్షన్ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడంజరిగింది.

అయితే, కాగడాలతో ఊరేగిన ప్రదర్శకులు ప్రజలకు హానికాని, అటి నష్టంగాని కల్గించినట్టు, ఛార్జిషీటులో పేర్కొనకపోవడం వల్ల ప్రదర్శకులు నేరం చేసినట్టు భావించరాని చెప్పి మేజిస్ట్రేటు అరెస్టయిన అందరిని విడుదలచేశారు.

పైగా ఊరేగింపు జరుగుతుండగా ఈ అరెస్టులు పోలీసులు సాగించవలదని, కాగడాలు స్వాధీనపరచుకోవలదని, అరెస్టులకు కారణాలు పోలీసులు పేర్కొన లేదని కూడా మేజిస్ట్రేట్ వ్యాఖ్యానించారు.

ఆందోళనకారులపై పోలీసులు అనియోగం మోపినప్పుడు, దానిని పూర్తిగా కొట్టివేయడం ఇదే మొదటిసారి.

పెన్షన్‌దారకు బిలులు

పెన్షన్‌దార్లు తమ పెన్షన్ బిలులు తెచ్చుకునేందుకు కాకినాడ వెళ్ళి, కలెక్టర్ పి.ఎ. ద్వారా వాటిని ప్యాస్ చేయించుకుని, కాకినాడ స్టేట్ బ్యాంకినుంచి డబ్బు తెచ్చుకోవలసిందిగా కలెక్టర్ ఇంతకుముందు జారీచేసిన ఉత్తర్వుల స్థానే, రాజమండ్రిలోని స్టేట్ బ్యాంకివద్దనే బిల్లులు ప్యాస్ చేసే అధికారం తహశీల్దార్లకు యివ్వవలసిందిగా రాజమండ్రి పెన్షన్‌దార్ల సంఘం కార్యదర్శి శ్రీ డి వీరభద్రుడు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

వెయ్యి మందికిపైగా పెన్షన్‌దార్లు రాజమండ్రి సబ్-ట్రెజరీలో పెన్షన్ డ్రా చేస్తూ వుండేవారు. కాగా ఆంధ్రోద్యమం సందర్భంగా ఎస్. జి. ఓ. లు, ఇతర ప్రభుత్వోద్యోగులు సమ్మె ప్రారంభించి నప్పటినుంచి పెన్షన్లు యివ్వడంలేదు. ఫలితంగా పెన్షన్‌దార్లు ఇబ్బందిగా బాధపడాలని రు. 25 లు మాత్రమే పొందుతున్నవారు పెక్కు ఇబ్బందులకు గురవుతున్నారు. వీరికి అప్పులు పుట్టడంలేదు.

కార్యదర్శి విజ్ఞప్తిపై ఇంతకు ముందు కలెక్టర్, పెన్షన్ బిల్లులను ప్యాస్‌చేసే అధికారం తహశీల్దారుకు ఇచ్చారు. కాగా ఫిబ్రవరి 8 నుంచి పెన్షన్ బిల్లులు ప్యాస్ చేయవలదని తహశీల్దారుకు ఆదేశాలు వెళ్లాయి.

జై ఆంధ్ర సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పాదజితి మోహన్ మిత్రా, ఉపాధ్యక్షుడు శ్రీ జవ్వాది గంగారాజు, ఆంధ్రసేన ఉపాధ్యక్షుడు శ్రీ డి. రామారావుకు, ఉపాధ్యాయ నాయకుడు శ్రీ రావిపాటి సీతారామస్వామిని నిన్న ఇక్కడ అంతరంగిక విచారణచట్టం పేరిట పోలీసులు అరెస్టు చేశారు.

అరెస్టు అయిన సందర్భంగా వీరొక ప్రకటన చేస్తూ, అవరి నెత్తురుబొట్టువరకు ప్రత్యేకాంధ్రకోసం కేంద్రంతో పోరాడాలని, రాజకీయాభిప్రాయాలతో నిమిత్తం లేకుండా సమైక్యంగా ఆంధ్రోద్యమం నాయకులు కృషి చేయాలని ఆంధ్రయువకులకు, నాయకులకు విజ్ఞప్తిచేశారు.

పరపడైన ధరలకు విత్తనవర వర్తకులు విక్రయించాలని వీరు వర్తకులను కోరారు.

ఆంధ్రోద్యమాన్ని నిర్బంధాలతో, అరెస్టులతో అణవలేరని శ్రీ గంగారాజు అన్నారు.

ఆహారధాన్యాల డీలర్లపైన, బ్లాక్ మార్కెట్లర్లపైన ఒక కన్నువేసి వుంచవలసిందిగా అయిన సహఉద్యమకారులకు విజ్ఞప్తిచేశారు.

విజయవాడలో తొళ్ళ వ్యాపారస్తుల ఊరేగింపు

విజయవాడ, ఫిబ్రవరి 14— విజయవాడ స్కిన్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు నిన్న ఉదయం తొమ్మిది గంటలకు తారాపేటలోని సంఘ కార్యాలయం వద్దనుంచి లబ్బీపేట వరకు ఊరేగింపు జరిపారు. ఊరేగింపు ఎలూరురోడ్డు, బందరురోడ్డు మీదుగా లబ్బీపేట వరకు కొనసాగింది. ఊరేగింపు లబ్బీపేట చేరగానే లబ్బీపేటలో శ్రీ కె. మహ్మద్ ఖాసిం సాహెబ్ "జై ఆంధ్ర" పతాకాన్ని ప్రతిష్ఠించారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన మృతవీరుల సంస్మరణార్థం ఊరేగింపు ప్రదర్శకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. తర్వాత వారు ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు:

ముక్కోటి ఆంధ్రులు కోరుతున్న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుచేయడానికి అంగీకరిస్తున్నట్టు వెంటనే ఒక ప్రకటన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్ర ప్రాంతం నుంచి వెంటనే పి. ఆర్. పి. సైనిక దళాలను పంపివేయాలని, నిర్బంధంలోవున్న ఉద్యమకారులు అందరిని తక్షణం విడుదలచేయాలని. ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయబడిన ఉద్యోగుల సందర్భాన్ని తిరిగి పనిలోకి చేర్చుకోవాలని. కేంద్ర రిజర్వు పోలీసులు జరిపిన కాల్పులు, దౌర్జన్యాలపై సత్వరం న్యాయ విచారణ జరపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం కొనసాగుతున్న ఉద్యమంలో పాల్గొంటున్న ప్రజలను విద్యార్థులనుఉద్యమాన్ని బలపరుస్తున్న నాయకులను ఎస్.జి ఓలను వివిధ సంస్థలను సంఘాలను సమావేశసభ్యులు అభినందించారు.

ఈ ప్రదర్శనోద్యమాన్ని అహింసాయుతంగా కొనసాగించాలని ఉద్యమకారులకు విజ్ఞప్తిచేశారు.

గోవాలో నిర్మించతలపెట్టిన మొదటి సహకార పరిశ్రమప్యాక్టరీకి

ఫిబ్రవరి 12వ తేదీన ఎనాడికి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో వున్న పిలిమెమ్ వద్ద కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ.పి. షిండే శంకుస్థాపన జరిపారు.

సమ్మెలో వున్న ఉద్యోగులకు బుణసహాయం

విజయవాడ ఆడిటర్ల సంఘం అధ్యక్షుని ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి14— ఈ క్రింద పేర్కొన్న సంస్థలు, వ్యక్తులవద్ద బ్యాంకి నుంచి ప్రభుత్వోద్యోగులు ఎరవతి పొందేందుకు విజయవాడ ఆడిటర్లు బ్యాంకిలో డిపాజిట్లు ఏర్పాటుచేసినట్టు ఆడిటర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. భరతశాస్త్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు:

1. శ్రీ బెజవాడ కమర్షియల్ అసోసియేషన్ రు.12,500. 2. విజయవాడ గ్రైన్ మర్చంట్స్ అసోసియేషన్: రు 10,000. 3 శ్రీ మూకల సుబ్బారావు కె. డి. పి. ఎం. రోడ్ రు. 10,000. 4. శ్రీ జె. ఎస్. ఆర్. ఆంజనేయులు 5,000. 5. శ్రీ మోజీ శివాజీషా, ఆయన సోదరులు 3,000. 6. వర్టిలైజర్స్‌డీలర్స్ అసోసియేషన్ 8,000.

సమ్మెలోవున్న ఉద్యోగులకు డబ్బు అవసరమైనందున ప్రజలు సత్వరమే డిపాజిట్లు చేయవలసిందిగా శ్రీ భరత్ కోరారు.

ఏలూరులో కవులు, కళాకారుల ప్రదర్శన సభ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, ఫిబ్రవరి14.జిప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమానికి తమ మద్దతును ప్రకటించడానికి ఏలూరు పట్టణంలోని కవులు, కళాకారులు మొన్న సోమవారంలో కూడిన ఊరేగింపు, బహిరంగ సభ జరిపారు.

సర్వశ్రీ కంభంపాటి వెంకట సుబ్బారావు, గరికపాటి మల్లావధాని, శంకర శ్రీరామారావు, కొండముది శ్రీరామచంద్ర మూర్తి, పుల్లాభొట్ల శ్రీరామమూర్తి, కోరాడ నరసింహారావు, వేదాంతం ప్రహ్లాదశర్మ, ఘంటా కనకరావు మజ్జి రామారావు, మద్దాలి రామచంద్రరావు, పి పూర్ణిమ, కొలేశ్వరి, విజయాంబ, అబ్బూరి కమల, మల్లాది శ్రీరామమూర్తి, చల్లపల్లి సీత ప్రభృతి పెక్కుమంది కళాకారులు, కవులు పాల్గొన్నారు.

ఊరేగింపు చివర జ్యోతిరాజు, సిద్ధేంద్ర యోగి మొదలగు వేషాలు, ముందు సింహం వేషం ప్రజలను అమితంగా ఆకర్షించాయి. శ్రీ మల్లాది శ్రీరామమూర్తి దరిలంపు జ్యోతిరాజువేషం ప్రత్యేక ఆకర్షణగా వున్నది.

మునిసిపల్ ఆఫీసు ఆవరణలో శ్రీ గరికపాటి మల్లావధానుల అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది శ్రీయుతులు కె వి. సుబ్బారావు మజ్జిరామారావు, ఘంటా కనకరావు శ్రీమతి ఆలేటి పూర్ణిమ, పార్లమెంటు సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ప్రసంగించారు. శ్రీ కాటి గుడిమూర్తి వందన సమర్పణ చేశారు.

సభలో తుది భాగంగా ఉద్యమానికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

'ఉద్యమాన్ని సి. ఆర్. పి., మిలిటరీ అణచలేవు'

అమలాపురంలో శ్రీ ప్రగడ కోటయ్య హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, ఫిబ్రవరి 14- ఆంధ్రులు తమ జాతి మనుగడ నిమిత్తం ఏ త్యాగానికైనా సిద్ధంగా వున్నారని, మిలిటరీ, సి. ఆర్.పి. దళాలు ఆంధ్రుల ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని అణచజాలవని ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి ఉపాధ్యక్షులు శ్రీ ప్రగడ కోటయ్య ఇక్కడ జరిగిన బహిరంగసభలో హెచ్చరించారు.

కాసన సద్యులు శ్రీ కుడుపూడి ప్రభాకరరావు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కోటయ్య తమ ప్రసంగంలో శ్రీమతి ఇందిరా గాంధి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నియంతృత్వం దోరణిలోనే వ్యవరిస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రులందరిని తన అనుయాయులను, చెప్పుచేతలలో ఉండేవారినే ఎన్నిక చేయాలని నిర్బంధించారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం దళిత వర్గాలకు, హరిజన వర్గాలకు శ్రేయస్కరమని, బూస్వామి, పెట్టుబడిదారీ వర్గాలకు వ్యతిరేకంగా ఇందిరాగాంధి ఎట్టి సంస్కరణలు చేసినా అవి తమకు సమ్మతమేనని. కాని ఇందిరా గాంధి హయాంలో పెట్టుబడి దారులకే అనేక సౌకర్యాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు.

ప్రాంతీయ సైన్యంతో రైళ్ళను నడపడం శ్రీమతి ఇందిరా గాంధి ప్రయత్నిస్తున్నారని, కాని ఆ ప్రయత్నం ఫలించదని శ్రీ ప్రగడ కోటయ్య చెప్పారు.

శ్రీయుతులు ఎం. వి. ఎస్. సుబ్బరాజు, డాక్టరు ఎ పేరిశాస్త్రి వి. వి. రమణయ్య, విద్యార్థి పి. గోపాలరాజు ప్రభృతులు కూడా సభలో ప్రసంగించారు.

సామూహిక నిరాహారదీక్షలు

అమలాపురం అమరజీవుల సెంటర్ వద్ద నిరాహారదీక్షల శిబిరంలో న్యాయవాదులు, డాక్టర్లు, విద్యావేత్తలు, ఎన్ జి ఓ లు, మహిళలు, పురప్రముఖులు సుమారు రెండు వందలమంది శనివారంనాడు సామూహిక నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

కాగడాల ఊరేగింపు

పట్టణ జనసంఘంవారి ఆధ్వర్యాన శ్రీ ఎవి ఆర్. నాయుడు నాయకత్వాన కాగడాలతో ఊరేగింపు జరిగినది

మహిళలు కూడా ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

సుమారు రెండువందలమంది ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

వీరవల్లి పాలెంలో సామూహిక దీక్షలు

ఇక్కడకు సమీపాన వున్న వీరవల్లి పాలెంలో విద్యార్థిసేన ఆధ్వర్యాన విద్యార్థులు, గ్రామప్రజలు 50 మంది సామూహిక నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

ఎన్, జి. ఓ.ల ఊరేగింపు

సమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ. లు. నాల్గవ తరగతి ఉద్యోగులు, కిద్యుత్ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులు మొత్తం ఆయిదువందల మంది ప్రత్యేక రాష్ట్రం వెంటనే ఏర్పాటు చేయవలెనని నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిపారు.

విజయవాడ రోడ్లపై జూదాలు

అరికట్టాలని అమర సేన విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 14 — "విజయవాడ పట్టణంలోని ముఖ్య వీధులలోను, కూడలి ప్రదేశాలలోను కొందరు వ్యక్తులు మూడుముక్కల అట, చక్రా

బాపట్లలో హోటల్ యజమానుల ఊరేగింపు

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ సిబ్బందితో సహా ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, ఫిబ్రవరి 14 — పట్టణ కేంద్ర కార్యాచరణ సమితి ఆధ్వర్యాన బాపట్లలోని హోటల్ యజమానులు, నాలుగు వందల మంది పనివారు జై ఆంధ్ర నినాదాలతో ఊరేగింపు జరిపారు.

"ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రం కావాలి" నృత్యకళాకారులకు జోహార్లు, సి. ఆర్. పి. గోయ్యాక్ వివాదాలు చేశారు.

ఎన్. జి. ఓ. ల హోమువద్ద బహిరంగ సభ జరిగింది. వక్తలందరు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జేయాలని కోరారు.

హోటల్ యజమానులు, వర్కర్లలో అధిక సంఖ్యాకులు ఆంధ్రేతరులు కావడం విశేషం.

సభకు కేంద్ర కార్యాచరణ సంఘం అధ్యక్షులు, మాజీ మునిసిపల్ చెయిర్మన్ శ్రీ కాకుమాను భావనారాయణ అధ్యక్షత వహించారు.

బాపట్ల సంధాయతీ సమితి అధ్యక్షులు శ్రీ దొప్పలపూడి సుబ్బారావు ప్రసంగిస్తూ, శ్రీకోన ప్రభాకరరావు వంటి సమైక్యతా వాదులు ప్రజలలో తమకుగల బలాన్ని విరుచుకోవాలని అన్నారు.

ఉద్యమాన్ని బలపరచిన హోటల్స్ యూనియన్ శ్రీ పి. వెంకటాచలం అభినందించారు.

తెలుగు నాయకులు శ్రీ కత్తుల వెంకటేశ్వర్లు సమైక్యతా వాదులనని చెప్పుకొంటున్నవారి వైఖరిని విమర్శించారు. ప్రస్తుత ఉద్యమంలో పార్టీ సంకీర్ణవాదం ప్రదర్శించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

శ్రీ కె. శేషయ్యగారు, శ్రీ పి. ఎల్. నారాయణ, కె. బాషా ప్రభృతులు కూడా ప్రసంగించారు.

పోలీసులచే లారీ, కారు స్వాధీనం

బాపట్ల పోలీసులు నిన్న నెంబర్ ప్లేటు నిజమే, కానీ ఎన్నడూ లేని ఒక లారీని, కారును స్వాధీనం చేసుకొన్నారు. కేసు నమోదు చేశారు.

ఆర్. టి. సి. బస్సులు

నిన్న పొన్నూరుమండి కొన్ని ఆర్. టి. సి. బస్సులు వచ్చినవి. ప్రయాణం చేయవలదని ఆంధ్రసేన వలంటీర్లు ప్రయాణీకులకు విజ్ఞప్తి చేశారు. ప్రయాణీకులు లేకుండానే బస్సులు పొన్నూరు తిరిగి వెళ్ళినవి.

ప్రతిపక్షాలకు శ్రీ కరుణానిధి విజ్ఞప్తి

అవినీతి ఆరోపణల సమస్యపై చర్చలు ఆపుచేయవలసిందిగా

మద్రాసు, ఫిబ్రవరి 14 — తమిళనాడు మంత్రివర్గంపై అవినీతి ఆరోపణలు, వాటి దర్యాప్తుకు కేంద్రం కమిషన్ నియమించడానికి సంబంధించిన చర్చలను ఆపివేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ప్రతిపక్ష పార్టీలను కోరారు.

అటువంటి దర్యాప్తు కమిషన్ నియమించడం ప్రజాస్వామ్యానికే చెడు అని ఆయన అన్నారు.

కొద్దిమంది ఎం.ఎల్.ఎలు, ఎం. పి.లతో కూడుకున్న ఈ కమిషన్, అధికారులపై ఆరోపణల భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో వున్న ఇతర పార్టీల ప్రభుత్వాలను తొలగించడానికి దోహదంచేస్తుందని శ్రీ కరుణానిధి హెచ్చరించారు.

గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిస్తూ, తమ ప్రభుత్వంపై విచారణకు కమిషన్ నియమించే హక్కు కేంద్రానికి లేదన్న తమ వైఖరిని పునరుద్ఘాటించారు. ఈ వైఖరికి కారకులు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై, "లక్ పార్టీ" నియమించాలని కేంద్రం ప్రతిపాదించినప్పుడే తెలియజేశారని శ్రీ కరుణానిధి తెలిపారు.

గవర్నర్ ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే తీర్మానాన్ని సభ ఆమోదించింది. ప్రతిపక్షాలు తెచ్చిన సవరణలు వాయిస్ ఓట్తో ఓడిపోయాయి.

"ఆంధ్రప్రదేశ్ విభజనకు సమ్మతించాలి"

కేంద్రానికి శ్రీ సమర్ గుహ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 — ఆంధ్ర, తెలంగాణాల ప్రజలు సంయుక్తంగా రాష్ట్ర విభజనను కోరుతున్నందున విభజనకు అంగీకరించ వలసిందిగా లోకసభలోని సోషలిస్టు గ్రూపు నాయకుడు శ్రీ సమర్ గుహ నిన్న కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఆయన ఒక ప్రకటనలో పై విధంగా కోరారు.

ప్రజల కోరికను ఆమోదించడంలో అర్థం పర్థం లేకుండా జాప్యం చేస్తున్నందున, ఆంధ్రప్రదేశ్ ను మరింత గందరగోళం, దారుణమైన అల్లకల్లోల పరిస్థితికి నెడుతున్నదని ఆయన అన్నారు.

హిందీ భాష మాట్లాడే ప్రాంతాలు పెద్ద రాష్ట్రాలుగా ఏర్పడగా లేని తెలుగు భాష ప్రాంతాన్ని రెండు రాష్ట్రాలుగా ఎందుకు విభజించరాదో అనూహ్యంగా వున్నదని ఆయన అన్నారు.

అస్సాంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆయిల్ రిఫైనరీ

నెలకొల్పనున్నట్టు కేంద్ర మంత్రి శ్రీ బారువా వెల్లడి

గౌహతి, ఫిబ్రవరి 14 — పెట్రో కెమికల్స్, ఆ పరిశ్రమకు సంబంధించిన ఇతర వస్తువుల వ్యాపారం నిమిత్తం అస్సాంలోని బొంగైగావ్ వద్ద ఒక కొత్త కంపెనీ నెలకొల్పనున్నట్టు పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ డి. కె. బారువా మొన్న ఇక్కడ చెప్పారు.

పత్రికల వారితో ఆయన మాట్లాడుతూ ఈ కంపెనీలోకి అస్సాంనుంచి అర్హత, సాంఘికన్యాయం ప్రాతిపదికగా ఉద్యోగులను తీసుకుంటామని చెప్పారు. తర్వాత వారికి శిక్షణ ఇస్తారు.

నెలకొల్పనున్న ఈ కంపెనీ నిర్మాణ వ్యయం రూ. 14.19 కోట్లని, పెట్టుబడి మూలధనం రూ. 66.22 కోట్లుంటుందని శ్రీ బారువా తెలిపారు. ఈ సొమ్ములో 22.81 కోటు విదేశీమారక ద్రవ్యమని ఆయన అన్నారు.

'సమైక్యతావాదులను మరల్చడంలో కృషి'

వివిధ సేనలకు ఏలూరు సమావేశంలో ఎం. పి. శ్రీ కొమ్మారెడ్డి సూచన

ఏలూరు, ఫిబ్రవరి 14 — నిన్న ఇక్కడ పార్లమెంటు సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ స్థానిక న్యాయవాదులు పంపు వారి సమావేశంలో మాట్లాడుతూ, నేటి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం నందర్భంగా బయలుదేరిన సుమారు 28 సేనల కార్యకలాపాలను విమర్శించి ఈ సేనలిచ్చే ఏటుపుల్ల ప్రజానీకానికి నష్టం, ఇబ్బంది కలుగుతున్నదన్నారు.

వివిధ సేనలవారు తమ ప్రాంతానికి చెందిన సమైక్యవాదులను ఉద్యమం వైపు మరల్చడానికి కృషి చేయవలెనని ఆయన సూచించారు.

అధిక ధరలవల్ల పేద ప్రజానీకం తిడుగబడే ప్రమాదం కలదని ఆయన చెబుతూ, వారు ఉద్యమాన్ని నడుపుతున్న మధ్య తరగతి వారికంటె ఎన్నోరెట్లు ఎక్కువగా పున్నారని గుర్తుచేశారు.

ఉద్యమాన్ని శాంతియుతంగా, శాంతబద్ధంగా నడుపవలెనని ఆయన విజ్ఞప్తి చేశారు.

న్యాయవాదులు పంపుంచారు ఇంగ్లీషులో తయారుచేసి అచ్చువేసిన "ఆంధ్రలో క్లిష్ట స్థితి" అనే 12 పేజీల కరపత్రాన్ని సుమారు వెయ్యి ప్రతులను పార్లమెంటు సభ్యులకు పంపడానికి శ్రీ కొమ్మారెడ్డికి అందచేశారు.

సంఘ ప్రెసిడెంటు శ్రీ కె. ఎస్. ఆర్. అప్పారావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

మొన్న ప్రత్యేకాంధ్ర రాష్ట్రోద్యమ కాముల నిర్బంధాన్ని పురస్కరించుకుని పట్టణంలో హర్తాల్ జరిగినది.

శ్రీ వీరాచారి విడుదలకు విజ్ఞప్తి

ఏలూరు, ఫిబ్రవరి 14 — ఆంధ్రరాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. వీరాచారిని అరెస్టు చేయడాన్ని గర్హిస్తూ, ఆయనను వెంటనే విడుదల చేయవలెనని ఆంధ్రరాష్ట్ర స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. జె. సి. భట్టాచార్య మొన్న గవర్నరుకు టెలిగ్రాం పంపారు.

పార్లమెంటు సమావేశం రోజున వేలాదిగా ఆంధ్ర ప్రజలు ప్రత్యేక ఆంధ్రను కోరుతూ పార్లమెంటు భవనం ముందు ప్రదర్శన జరుపవలెనని శ్రీ భట్టాచార్య కోరారు.

ఢిల్లీ కోర్టుకు శ్రీ రాజ్కపూర్ హాజరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 — "పిల్మ్ స్టార్స్ షో" కేసు సందర్భంలో సాక్షిగా ప్రముఖ సినీనటుడు శ్రీ రాజ్కపూర్ మొన్న ఇక్కడ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మజిస్ట్రేట్ ముందు హాజరయ్యాడు.

1968 మే అయిదవ తేదీన ఢిల్లీలోని విజ్ఞానభవన్‌లో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్నవారిలో తనకు లభిత పూర్వకంగా గావి. ఇతరత్రాగాని ఎట్టి ఒప్పందం లేదని ఆయన చెప్పారు.

అందువల్లనే ఆ రోజు తాను ఢిల్లీ రాలేదని శ్రీ రాజ్కపూర్ అన్నారు.

సుశీలా నయ్యార్ ప్రభృతుల అరెస్టు

జైపూర్, ఫిబ్రవరి 14 — అజ్మీర్‌లోని ప్రభుత్వ డిస్టిలరీలోనికి ప్రవేశించడానికి ప్రయత్నించిన సందర్భంగా అఖిలభారత మద్య నిషేధ సంఘం అధ్యక్షురాలు డాక్టర్ సుశీలా నయ్యార్, సర్వోదయ నాయకులు శ్రీ గోకులీదాస్ భట్‌లను పోలీసులు మొన్న అరెస్టు చేశారు. వీరితోపాటు మరికొందరు సర్వోదయ కార్యకర్తలు కూడా అరెస్టయ్యారు.

వీరందరిని సాయంత్రం వేళరతుగా విడుదల చేశారు.

"మీ భవిష్యత్తులో ఉంది అదృష్టం"

ఏందుకురాదరాదు? ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్ఫేర్ ఫండ్ రాఫిల్ టికెట్టు ప్రతీ రూపాయి టిక్కెట్టుకీ, అయిదు లక్షలరూపాయలు లృహత్తర ప్రథమ బహుమతి గెలుచుకునే సదవకాశంఉంది. సొమ్ముచేసుకోడానికి మీకున్న అవకాశంవల్ల, రాష్ట్రంలో పోలీసు జవాన్లకుటుంబాలకు సహాయపడినట్టుకూడా ఉంటుంది.

ఈ బహుమతుల నొకసారి పరికించండి

మొదటి బహుమతి 5,00,000 లరూ
రెండవ బహుమతి 3,00,000 రూ — మూడవ బహుమతి 1,00,000 రూ
నాలుగవ బహుమతి 50,000 రూ — అయిదవ బహుమతి 25,000 రూ
ఆరవ బహుమతి 10,000 రూ — ఏడవ బహుమతి 5,000 రూ
ఇంతేకాక, 10 ఎనిమిదవ బహుమతులు-ఒక్కొక్కటి 1,000 రూ
100 కాన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి 500 రూ
1000 కాన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి 200 రూ

డ్రా తేది 25 మార్చి 72

టిక్కెట్టు ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న అన్ని పోలీసు స్టేషన్లలోనూ, ఆఫీసులలోనూ, ప్రముఖ సంస్థల దగ్గరా లభిస్తాయి.

ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్ఫేర్ ఫండ్ రాఫిల్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుమతిపొందినది)

kiron-APP-Z

చిత్రసీమకు ప్రియమైనది
గరిష్ఠ ధర 75 పైసలు 10
(స్థానిక పన్నులు అదనం)
ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి నాణ్యమైన పుత్పత్తి

మద్రాసు న్యూ యార్క్ మద్రాసు



న్యూ యార్క్ మరియు తిరుగు ప్రయాణమునకు ఒక వైపు ప్రయాణమునకయే చార్జీలకంటె తక్కువ!

మా 14/120 రోజుల విలాస ప్రయాణపు చార్జీలు యీ ప్రయాణమునకు రు. 4764 మాత్రమే.
ప్రతి రోజు న్యూ యార్క్‌కు 747 విమానములు వెడతాయి.

బొంబాయి/న్యూ యార్క్/బొంబాయి	రు. 4004
ఢిల్లీ/న్యూ యార్క్/ఢిల్లీ	రు. 4004
కలకత్తా/న్యూ యార్క్/కలకత్తా	రు. 4732

ఎయిర్-ఇండియా
మీకు డబ్బును పొదుపుచేసే ఎయిర్‌లైన్

IAI. 5014

పూర్తి వివరములకు యీ ఎడ్రసుకు సంప్రదించండి: మద్రాసు: ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ బిల్డింగ్, 151 మౌంట్ రోడ్, ఫోను: 86193 ■ మదురై: C/o. ఇండియన్ ఎయిర్‌లైన్స్, పాండ్యన్ హౌస్, వెస్ట్ వెలుమాళ్ మేస్త్రీ స్ట్రీట్, ఫోను: 22785 ■ కోయంబత్తూరు: C/o. ఇండియన్ ఎయిర్‌లైన్స్, ఇండియా హౌస్, ట్రిచి రోడ్, ఫోను: 22743 ■ కొచ్చిన్: ఎయిర్-ఇండియా హౌస్, ఎర్నాకుళమ్ సౌత్, మహాత్మా గాంధి రోడ్, కొచ్చిన్ 16, ఫోను: 31295, 32465 & 33276 ■ హైదరాబాదు: 5-9-88 ఫతె మైదాన్, ఫోను: 36747 ■ బెంగుళూరు: 64, మహాత్మా గాంధి రోడ్, ఫోను: 50165 & 51344 ■ మంగుళూరు: C/o. ఇండియన్ ఎయిర్‌లైన్స్, మోతి మహల్ హోటల్, ఫ్లవర్ రోడ్, ఫోను: 4669 ■ ట్రివేంద్రం: 'ది గ్రేస్', 9/875 శాస్త మంగళం ■ విశాఖపట్నం: C/o. ఇండియన్ ఎయిర్‌లైన్స్, 24-1-21 థాంప్సన్ స్ట్రీట్, ఫోను: 2673 & 4665.

లేక మా జెనరల్ సేల్స్ ఏజెంటులైన ఇండియన్ ఎయిర్‌లైన్స్‌ను (మద్రాసులో తప్ప) లేక మీ ట్రావెల్ ఏజెంటును సంప్రదించండి.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10, Editor: Narla Venkateswara Rao